శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**- ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు కలెక్టరేట్, మే 23, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని, అందరిలో చైతన్యం వచ్చినప్పుడే మన ప్రాంతం పరిశుభ్రమైన వాతావరణం, పచ్చదనంతో కళకళలాడుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు. శనివారం ఉదయం నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో నిర్వహించిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ సుజాత, కమిషనర్ నందన్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్టేడియం పరిసరాలను చీపురు పట్టి శుభ్రం చేస్తూ అధికారులు, ప్రజాప్రతినిధులు పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ



రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలలో మే 22 నుంచి జూన్ 20 వరకు నాలుగు వారాల పాటు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణాల్లో పరిశుభ్రత, ఘన వ్యర్థాల నిర్వహణ, పారిశుద్ధ్య మౌలిక వసతుల మెరుగుదల లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. ప్రతి వారం ప్రత్యేక అంశాలపై దృష్టి సారిస్తూ రెడ్, యెల్లో స్పాట్ల తొలగింపు, ప్రధాన రహదారులు, కాలువలు, నాలాలు శుభ్రపరిచే పనులు, చెత్త వర్గీకరణ, ప్రజా మరుగుదొడ్ల పరిశుభ్రత వంటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26 ప్రమాణాలకు అనుగుణంగా పట్టణాల్లో పరిశుభ్రతను మరింత బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని, ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు.

# కండలేరులో 40.480 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, మే 23, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో శనివారం ఉదయానికి 40.480 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జలాశయం నుండి లో లెవల్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు, హై లెవల్ కెనాల్ ద్వారా 80 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటం ద్వారా 730 క్యూసెక్కులు,హెడ్ రెగ్యులేటర్ పవర్ హౌస్ ద్వారా 710 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1570 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

# ముఖ్యమంత్రి సహానిధి కొండంత అండ : ఎమ్మెల్యే

**- సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన కోవూరు ఎమ్మెల్యే**




**కోవూరు మే 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కాకుండా మానవతా దృక్పథంతో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు . శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు నెల్లూరు నగరంలోని విపిఆర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంపిణీ చేశారు.

**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి కోవూరు నియోజకవర్గంలో 24 విడతలుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశామన్నారు..అనారోగ్య కారణాలతో బాధపడి ఆర్థిక ఇబ్బందులు కలిగిన వారికి మానవతా దృక్పథం తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటి పెద్దలాగా ఆత్మ బంధువు లాగా ముఖ్యమంత్రి సహాయనిధితో సపోర్ట్ చేయడం అభినందనీయమన్నారు..కోవూరు నియోజకవర్గంలో దాదాపు 900 మందికి దాదాపు రూ. 9 కోట్ల మేర సీఎం సహాయనిది అందజేశామన్నారు.నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి ద్వారా 130 మందికి రూ.1.7 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అత్యవసర సహాయం అందిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు నిరు పేదలకు ఆపన్నహస్తం అందజేస్తున్నారని అన్నారు.అనారోగ్యాల బారిన పడి ఆర్థికంగా ఇబ్బందుల పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందన్నారు.పేదల పట్ల సిఎం చంద్రబాబు చేస్తున్న సహాయానికి కోవూరు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.. తమకు కష్టకాలంలో ప్రభుత్వం నుండి ఈ సహాయం అందేలా కృషి చేసినందుకు వేమిరెడ్డి దంపతులకు లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు కంటి చూపు కోసమే విపిఆర్ నేత్ర ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**విపిఆర్ నేత్ర ని సద్వినియోగం చేసుకొండి**

**చిరమనలో ఘనంగా మంత్రి ఆనం చే విపిఆర్ నేత్ర ప్రారంభం**

**విపిఆర్ నేత్ర తోజిల్లా లో 56,495 మందికి పరీక్షలు**

**ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో విపిఆర్ నేత్రఎంపీ వేమిరెడ్డి ప్రారంభోత్సవంలో పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



**అనుమసముద్రంపేట, మే 23,ప్రభాతవార్త:** పేదల కు కంటి చూపు అందించడమే విపిఆర్ నేత్ర సంక ల్పమని ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ ఆనం రామనారాయణరెడ్డి పాల్గొని ప్రారంభిం చడం చాలా సంతోష దాయకమని నెల్లూరు పార్ల మెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నా రు..శనివారం ఆత్మకూరు నియోజకవర్గం ఏఎస్‌పేట మండలం లోని చిరమనలో విపిఆర్ నేత్ర కార్యక్ర మాన్ని రాష్ట్రదేవాదాయ శాఖా మంత్రి ఆనంరామ నారాయణ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్ర శాంతి రెడ్డితో కలసి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నియోజకవర్గ స్థాయి విపిఆర్ నేత్ర కార్యక్ర మాన్ని ఘనంగా ప్రారంభించారు..ఈ సందర్భంగా చిర మనలో వారికి కూటమి నాయకులు కార్యకర్తలు ఘ నంగా స్వాగతం పలికి ,సత్కరించారు..ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సభలో

**ఎంపీ మాట్లాడుతూ** నియోజకవర్గ స్థాయిలో చిరమన నుండి విపిఆర్ నేత్రను ప్రారంభిస్తున్నామన్నారు. విపిఆర్ నేత్ర ద్వా రా ఇప్పటి వరకు 56,495 మందికి కంటి పరీక్ష లునిర్వహించామన్నారు..183 రోజులలో జిల్లాలోని 164 గ్రామ పంచాయతీలలో నిర్వహిం చిన కంటి పరీక్షలో 32,379 మందికి కళ్లజోళ్లు అందజేశామ న్నారు..ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామం లో విపిఆర్ నేత్ర ద్వారా పేదలకు సేవ లుఅంద జేయడం జరుగుతుందన్నారు. మొదటగా విపిఆర్ నేత్రను ఉదయగిరిలో ప్రారంభించా మన్నా రు.దాదాపు 143గ్రామాల్లో కంటి పరీక్షలు నిర్వహిం చి కళ్ళజోళ్ళు అందజేశామన్నారు.47000 వేల మందికి పరీక్షలు నిర్వహించి దాదాపు 27,000 మందికి కళ్ళజోళ్ళు అందజేయడం జరిగిందన్నా రు.కోవూరు నియోజకవర్గంలో కూడా రెండో బస్సు తో విపిఆర్‌నేత్ర ప్రారంభించామన్నారు.పదివేల మం దికి పరీక్షలు నిర్వహిస్తే అందులో దాదాపు 6,500 మందికి కళ్ళజోళ్ళు అందజేశారు. విపిఆర్ నేత్ర ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. .ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో విపిఆర్ నేత్ర ద్వారా అందరూ కంటి పరీక్షలు చే యించుకోవాలన్నారు.. కేవలం 20 నిమిషాల్లో కం టి పరీక్షలు పూర్తయిన వారికి కళ్ళజోళ్ళు అందజే యడం జరుగుతుందన్నారు...గ్రామాలలో అందరికి ఈ విషయాన్ని తెలియజేసి ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకునేలాచూడాలన్నారు.ప్రతి ఒక్కరికి కంటి చూపు చాలా ముఖ్యం అన్నారు..

**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ** గత ఏడాది నవంబర్ 3న వీపీఆర్ నేత్రను ఉదయగిరి నియోజకవర్గంలో నుంచి మొట్ట మొదటిగా ప్రారంభించామన్నారు. ఉదయగిరిలో సుమారుగా 47వేల మందికి కంటి పరీక్షలు నిర్వ హించామని, 26వేల మంది దాకా కళ్ళజోళ్ళు అంద జేశామన్నారు. వారికి అనువైన విధంగా 20నిమిషా ల్లోనే కళ్ళజోళ్ళు అందజేశామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినం పుర



స్కరించుకుని కోవూరు నియోజకవర్గంలో వీపీఆర్ నేత్రను ప్రారంభించామన్నారు. ఈ పాటికే రెండు మండలాలు పూర్తయ్యాయని, దాదాపు పది వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 7000 మం ది దాకా కళ్ళజోళ్ళుఅందించామన్నారు. రాష్ట్ర దేవా దాయశాఖ మంత్రి ఆనంరామనారాయణరెడ్డి నియో జకవర్గమైన ఆత్మకూరులో వీపీఆర్ నేత్రని మంత్రి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిచేతుల మీదుగా ప్రారం భించుకోవడం జరిగిందన్నారు. వీపీఆర్ నేత్ర కా ర్యక్రమంను అందరూ సద్వినియోగం చేసుకోవా లన్నారు. అన్నింటి కంటే మనకు కంటి చూపు చా లా ముఖ్యమన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ తలపెట్టిన వీపీఆర్ నేత్ర కార్యక్రమానికి సహకరిస్తున్న డాక్టర్లు, కోఆ ర్డినేటర్లకు ధన్యవాదాలు తెలు పుతున్నా మన్నా రు. చిర మన గ్రామంలో స్థానిక నా యకులుకాటంరెడ్డిరవీంద్రా రెడ్డి,కాటంరెడ్డి నరసిం హులు ఆధ్వర్యంలో మొట్ట మొదటిగా ప్రారంభించుకోవడం జరిగిం దన్నారు. కూటమి నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# మంత్రి ఆనం ఆకస్మిక పరిశీలన

**ఆత్మకూరు ఆర్అండ్‌బి రోడ్డు మరమ్మత్తులకు 30 లక్షలు**



**ఆత్మకూరు మే 23 ప్రభాతవార్త** నెల్లూరుపాళెం సెంటర్ నుండి పట్టణంలోకి వెల్లే ఆర్‌అండ్‌బి రహదారి మరమ్మత్తులకు 30 లక్షల నిధులతో తక్షణమే పనులు చేపట్టాలని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశించారు. శనివారం ఉదయం ఆత్మకూరులో పలు ప్రాంతాలను అధి కా రు లు, స్ధా ని క ప్రజాప్రతినిదులతో కలిసి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పరిశీలించారు. శనివారం ఉదయం ఆత్మకూరులో పలు ప్రాంతాలను అధికారులు,స్ధానిక ప్రజాప్రతినిదులతో కలిసి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పరిశీలించారు. రోడ్డు మరమ్మత్తులు పనులను వెంటనే ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బి శాఖ అధికారులకు మంత్రి ఆదేశించారు. పనుల్లో ఎలాంటి జాప్యం జరగకూడదని అధికారులను ఆదేశించారు. రోడ్డు మొత్తం ఆదునికరణకు చేపట్టే చిన్న గుంట కూడా లేకుండా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని స్పష్ట మైన ఆదేశాలు జారీ చేశారు. సెంట్రల్ లైటింగ్,గ్రీనర్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి పట్టణాన్ని మరింత అందంగా తీర్దిదిద్దాలని మున్సిఫల్ అధికారులకు సూచించారు.

# శ్రీ గంగమ్మ తల్లికి 5 కేజీల వెండి కవచాలు విరాళం



**చిల్లకూరు, మే 23, ప్రభాతవార్త** మండలంలోని చిల్లకూరు గ్రామంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి అమ్మవారికి 5 కేజీల వెండి కవచాలను ఆమారి శ్రీధర్, సుప్రియ దంపతులు అందజేశారు. వారి కుమారుడు ఆమారి భావేష్ జన్మదినం సందర్భంగా అమ్మవారికి వెండి కవచాలను బహుకరిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కృష్ణ ప్రసాద్ అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి, వెండి కవచాలతో అమ్మవారిని అలంకరించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ఆమారి శ్రీనివాసులు, సుదమ్మ, చిల్లకూరు పిఎసిఎస్ అధ్యక్షులు కొండా రామచంద్రారెడ్డి, దేవస్థాన కమిటీ సభ్యులు పిల్లెళ్ళ సురేష్ యాదవ్, కాటూరి నవీన్ చంద్ర యాదవ్, వెంకటేష్ యాదవ్, పిల్లెళ్ళ గోవర్ధన్ యాదవ్, గోపి యాదవ్, కోకోలు రాజశేఖర్ యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, గుర్రం శ్రీనివాస్ యాదవ్ దంపతులు పాల్గొన్నారు.

# టీబీ పేషెంట్లుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి భరోసా



**నెల్లూరు, మే 23, ప్రభాతవార్త-వైద్యం** జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగాప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ పథకం కింద నెల్లూరు జిల్లా వ్యాప్తంగా క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించేం దుకు వైద్య ఆరోగ్య శాఖ ముమ్మర చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లాలో గుర్తించిన క్షయ వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకోవడానికి అదనపు పోషకాహారం (న్యూట్రీషియన్ ప్రొటీన్ ఫుడ్) అందించేందుకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ కంట్రోల్ అధికారి డాక్టర్ ఖాదర్ వలీ తెలిపారు..టీబీ పేషింట్లకు నిక్షయ్ పోషణ లో బాగంగా అడిషనల్ న్యూట్రిషియన్ సపోర్ట్ అందించాల్సిందిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరఫున నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని కలిసి విన్నవించామన్నారు తమ విజ్ఞప్తి పై ఎంపీ తక్షణమే సానుకూలంగా స్పందించారన్నారు జిల్లాలో గుర్తించబడిన సుమారు 700 మంది క్షయ వ్యాధిగ్రస్తులలో, 400 మందికి 6 నెలల పాటు బలవర్ధకమైన ప్రోటీన్లు కలిగిన ఆహార పదార్థాల కిట్లను (అడిషినల్ న్యూట్రీషియన్ సపోర్ట్ కిట్స్) అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారన్నారు.. ఇందులో ఈ 400 మందిలో కోవూరు నియోజకవర్గానికి చెందిన 103 మంది క్షయ వ్యాధిగ్రస్తులందరికీ పూర్తిగా (100% శాతం) తన వంతుగా ఈ పోషకాహార (అడిషినల్ న్యూట్రీషియన్ సపోర్ట్ కిట్స్) కిట్లను అందజేస్తామని ఎంపీ తెలిపారన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు సొసైటీ తనవంతుగా ముందుకు రావాలని ఎంపీ సూచించారు.అలాగే టిబి పేషెంట్లందరూ పూర్తి కాలం చికిత్స తీసుకుని వ్యాదిని నయం చేసుకోవాలని తెలిపారన్నారు. జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు మరియు రోగుల ఆరోగ్య పునరుద్ధరణకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇంత పెద్ద ఎత్తున ముందుకు రావడం పట్ల జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ కంట్రోల్ అధికారి డాక్టర్ ఖాదర్ వలీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నెల్లూరు పార్లమెంట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజ భాగస్వామ్యంతోనే జిల్లాను టీబీ రహితంగా మార్చగలమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.ఎంపీని కలసిన వారిలో జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్లు విజయ్ కుమార్ ,శ్రావణ్ కుమార్,హరీష్ ఇతర అధికారులు ఉన్నారు.

# టీచర్ పోస్టుల భర్తీలో తారాస్థాయిలో అవినీతి

**- డీఎస్సీ2025 పై సీబీఐ దర్యాప్తు జరపాలి**

**- లక్షల మంది అభ్యర్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం**

**- ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ధ్వజం**



**నెల్లూరు, మే 23, ప్రభాతవార్త-విద్య** అధికారం చేపట్టగానే తొలి సంతకం అంటూ ఆర్భాటంగా ప్రచారం చేసి, ముందుగా ప్రకటించిన పోస్టుల కంటే చాలా తగ్గించి టీచర్ పోస్టులు భర్తీ చేసిన డీఎస్సీ-2025 నిర్వహణలో అడుగడుగునా దారుణ అక్రమాలు చోటు చేసుకున్నాయని వైయస్సార్‌సీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొనారు. శనివారం నగరంలోని స్తానిక వైకాపా నగర కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ డీఎస్సీ-2025పై సీబీఐ దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ఆ పరీక్ష నిర్వహణపై అనేక ఆడియో క్లిపింగ్స్ ప్రచారంలో ఉండగా, ఒక్కో టీచర్ పోస్టును రూ.15 లక్షలకు అమ్ముకున్నట్లు తేలిందని వెల్లడించారు. వాటన్నింటికీ చంద్రబాబు ప్రభుత్వం సమాధానం చెప్పాలని తేల్చి చెప్పారు. దాదాపు 3.5 లక్షల మంది అభ్యర్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం ఆటలాడుకుందని, మంత్రి నారా లోకేష్ మొత్తం విద్యా శాఖను భ్రష్టు పట్టించారని దుయ్యబట్టారు. టీచర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన డీఎస్సీ-2025లో నోటిఫికేషన్ జారీ మొదలు, జాయింట్ డైరెక్టర్ నియామకం, ప్రశ్నపత్రం తయారీ, మెరిట్ లిస్ట్ విడుదల, సర్టిఫికెట్ల వెరిఫికేషన్, ఆ తర్వాత ఆఫర్ లెటర్ల వరకు అడుగడుగునా అక్రమాలు,దారుణాలు చోటు చేసుకున్నాయన్నారు. మెరిట్ ఆధారంగా కాకుండా మనీ ఆధారంగా టీచర్ పోస్టులు భర్తీ చేసినట్లు ఆధారాలతో సహా భారీ కుంభకోణం వెలుగు చూసిందని ఇంకా బీఎడ్, టెట్ రాయకుండానే స్పోర్ట్స్ కోటా భర్తీ చేయడం నిబంధనలకు విరుద్ధమన్నారు. డీఎస్సీ నిర్వహణకు అడిషినల్ డైరెక్టర్ (ఏడీ) స్థాయి అధికారిని కన్వీనర్‌గా నియమించాల్సి ఉంటుందని, ఆలా జరగలేదన్నారు. మెరిట్ లిస్టు తయారీ యారీలోకూడా తమకు అనేక అనుమాలు ఉన్నాయన్నారు. ఫస్ట్ ర్యాంకర్‌కి ఉద్యోగం ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. బీఎడ్, టెట్ లేకుండా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలుఇవ్వడం అవినీతికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు వైయస్సార్‌సీపీ అదికారంలోకి వచ్చినవెంటనే అందరికి న్యాయం చేస్తామన్నారు. ఈ సమవేశంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వర్చువల్ మహానాడుపై మంత్రి నారాయణ సమీక్ష



**నెల్లూరు, మే 23, ప్రభాతవార్త-వైద్యం** మహానాడును విజయవంతం చేయండిపార్టీ శ్రేణులకు పిలుపు మెడికల్ కాలేజి క్యాంప్ కార్యాలయంలో మహానాడు సన్నాహక సమావేశం దిశానిర్దేశం చేసిన మంత్రి వర్చువల్ మహానాడును ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని సిటీ టీడీపీ నేతలకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ దిశానిర్దేశం చేశారు.క్లస్టర్ ల వారీగా నిర్వహించే మహానాడు లో పాల్గొనే క్యాడర్ కు ఎటువంటి లోటు పాట్లు లేకుండా చూడాలని సూచించారు.నెల్లూరు ప్రతిష్ఠను ఇనుమడింపచేసేలా ఏర్పాట్లు చేయాలని పిలుపునిచ్చారు. నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజ్ లోని క్యాంప్ కార్యాలయంలో శనివారం సాయంత్రం పార్టీ నాయకులతో మంత్రి నారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్చువల్ మహానాడు నిర్వహణపై సిటీ టీడీపీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఇంధన పొదుపు నేపథ్యంలో నెల్లూరులో జరగాల్సిన మహానాడును రద్దు చేసి, ఈ నెల 27,28 తేదీలలో మంగళగిరి లోని పార్టీ కేంద్రకార్యాలయం వేదికగా వర్చువల్ ద్వారా హైబ్రిడ్ మహానాడు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు,వర్కింగ్ ప్రెసిడెంట్ యువనేత నారా లోకేష్ నిర్ణయించారని వివరించారు. వర్చువల్ మహానాడును విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు.సిటీ నియోజక వర్గ పరిధిలోని 14 క్లస్టర్ లలో ఎల్‌ఈడి స్క్రీన్ లు ఏర్పాటు చేసి వర్చువల్ మహానాడు వీక్షించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు,కార్పొరేటర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, కో క్లస్టర్లు,డివిజన్ ప్రెసిడెంట్లు మరియు టిడిపి నేతలు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**రూ.48.33లక్షల విలువైన పరికరాలను పంపిణీ చేసిన కావలి ఎమ్మెల్యే**



**కావలి, మే 23 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో కలసి మత్స్యకారుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా కావలి నియోజకవర్గ మత్స్యకారులకు శనివారం స్థానిక టిడిపి కార్యాలయం నందు ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి భారీ స్తాయిలో సబ్సిడీపై 35మంది లబ్దిదారులకు రూ.48,33,400లు విలువైన బోట్లు, వలలు, ఇంజన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తోందని పేర్కొన్నారు. సముద్రంపై ఆధారపడి జీవించే కుటుంబాలకు అవసరమైన అధునిక పరికరాలు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని మే 19న మత్స్యకారుల సేవలో కార్యక్రమం సందర్భంగా సిఎం చంద్రబాబునాయుడు తుమ్మలపెంట గ్రామానికి విచ్చేసిన సందర్భంగా ఒక్క పిలుపుతో స్పందించి కావలి నియోజకవర్గంలో ఉన్న వేలాది మంది మత్స్యకార కుటుంబాలకు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసినందుకు దన్యవాదాలు తెలిపారు. మే 19వ తేది నా జీవితంలో మత్స్యకారుల జీవితాల్లో ఎప్పటికి మర్చిపోలేని రోజుగా నిలిపిపోతుందన్నారు. సిఎం చంద్రబాబునాయుడు మత్స్యకారుల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని సబ్సిడీపై పరికరాలను అందజేయడం జరిగిందన్నారు.ప్రతి మత్స్యకార కుటుంబం స్థానికంగానే అభివృద్ధి చెందాలని వారి సంక్షేమం కోసం విద్య, వైద్యం ఉపాధి రంగాల్లో కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ కె.శాంతి, నెల్లూరు మత్స్యఅభివృద్ధి అధికారి కె.సంజయ్ స్టీపెన్,. పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, కావలి రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామక్రిష్ణ, మాజీ సోమశిల ఛైర్మెర్ కండ్లగుంట మధుబాబునాయుడు, టిడిపి నాయకులు తిరువీది ప్రసాద్, వల్లేరు వెంకట కిరణ్‌కుమార్, సోమయ్యగారి రమణ, అధికారులు, పార్టీ నాయకులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

# మంత్రి నారాయణ తో వేమిరెడ్డి దంపతుల భేటీ



**నెల్లూరు, మే 23, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తో నెల్లూరు చింతారెడ్డిపాలెంలోని ఆయన నివాసంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు,కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. **మే** 27, 28 తేదీల్లో నిర్వహించనున్న మహానాడును వర్చువల్ పద్ధతిలో అత్యంత పకడ్బందీగా నిర్వహించడంపై వారు సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతం చేయటం తో పాటు,మహానాడుకు సంబంధించి తీసుకోవాల్సిన నిర్ణయాలు, కార్యాచరణపై సమాలోచన చేశారు.

## రేబాలలో రైతు సదస్సు



**బుచ్చి మే 23 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల గ్రామంలో రైతు సదస్సు కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాస్త్రవేత్తలు , అధికారులు, రైతులు, మరియు వ్యవసాయ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆధునిక సాగుపద్ధతులు స్థిరమైన వ్యవసాయం మరియు గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమంపై విస్తృతంగా చర్చించారు. వ్యవసాయ విద్యార్థులకు ,రైతులకు మధ్య అను అనుబంధాన్ని చాటిచెప్పేలా ఈ కార్యక్రమం సాగింది. సదుస్సులో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాళ్ళను వ్యవసాయ నమూనాలను అతిథులు పరిశీలించారు. డాక్టర్ జి.లలితా శివజ్యోతి సీనియర్ సైంటిస్టు అండ్ హెడ్ కెవికె నెల్లూరు వారు మాట్లాడుతు ప్రస్తుత వరిసాగు పద్ధతులు మరియు ఎరువుల యాజమాన్యంపై రైతులకు సమగ్రంగా వివరించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి,జీవ ఎరువులు ద్వారా పొందే ప్రయోజనాలను ఆమె తెలియజేశారు. ముఖ్య అతిథిగా డాక్టర్ ఎం శేఖర్‌రెడ్డి అసోసియేటడ్ డీన్ ఎస్‌వి అగ్రికల్చర్ కాలేజి తిరుపతి రావెస్ ప్రోగ్రామ్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.విద్యార్థులకు నెల్లూరు జిల్లా రైతులు అందిస్తున్న సహకారాన్ని అభినందించారు. వ్యవసాయంలో నూతన విధానాలు గురించి వివరించారు. ముఖ్యంగా డ్రోన్ టెక్నాలజి పార్మ్ మెకనైజేషన్ మరియు ప్రకృతి వ్యవసాయ నమూనాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు రైతులు చేస్తున్న సహకారాలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డాక్టర్ ఎం.ఎస్‌వి చలం ప్రొపెసర్ హెడ్ ఎస్‌వి అగ్రికల్చర్ కాలేజి తిరుపతి,డాక్టర్ ఆర్‌విఎస్ కె రెడ్డి అసోసియేటడ్ డీన్ అగ్రికల్చర్ కాలేజి మార్కాపూర్ వారు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఎస్ లోకేష్‌బాబు ( సబ్జెక్టు మ్యాటర్ స్పెషలిస్టు,కెవికె నెల్లూరు), డా ఎం ప్రదీప్ ప్రొఫెసర్,ఎస్‌వి అగ్రికల్చర్ కాలేజి తిరుపతి, శ్రీహరి వ్యవసాయ అధికారి ఎఇ ,గౌతమి (ప్రొపెసర్ సిఎస్‌పురం అగ్రికల్చర్ కాలేజి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం రూరల్ బ్యాంకు చైర్మన్ ఏటూరు శివరామకృష్ణారెడ్డి, అగ్రికల్చర్ ఏఇ శ్రీహరి టిడిపినాయకులు మస్తానయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## గూడ్స్ రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



**నెల్లూరు క్రైమ్, మే 23, ప్రభాతవార్త:** నెల్లూరు రైల్వే స్టేషన్‌లో శనివారం సాయంత్రం ఒక ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. పట్టాలు దాటుతుండగా గూడ్స్ రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. రైల్వే పోలీసుల కథనం ప్రకారం శనివారం సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో నెల్లూరు రైల్వే స్టేషన్ పరిధిలోని డౌన్ లైన్‌లో ఒక గూడ్స్ రైలు వస్తోంది. ఆ సమయంలో ఒక వ్యక్తి రైలు వస్తున్న విషయాన్ని గమనించుకోకుండా ప్రమాదకరంగా రైలు పట్టాలు దాటబోయాడు. దీంతో వేగంగా వచ్చిన గూడ్స్ రైలు ఆ వ్యక్తిని బలంగా ఢీకొట్టింది. ఈ తీవ్రమైన ప్రమాదంలో సదరు వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతి చెందిన వ్యక్తి వయసు సుమారు 40 నుండి 45 ఏళ్ళ మధ్య ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. మృతుని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు గానీ, ఆనవాళ్లు గానీ లభించకపోవడంతో అతని వివరాలు ఇంకా తెలియరాలేదు. మృతుడు గులాబీ రంగు గీతల చొక్కా, బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదంపై నెల్లూరు రైల్వే స్టేషన్ ఆన్‌డ్యూటీ స్టేషన్ మాస్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిఆర్‌పి సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. హరిచందన కేసు నమోదు చేశారు. ఈ ఆనవాళ్లు కలిగిన వ్యక్తి గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే నెల్లూరు రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు.

## జూద స్థావరంపై పోలీసుల దాడి..

- ఏడు మంది పేకాటరాయుల అరెస్ట్



**పొదలకూరు, మే 23, ప్రభాతవార్త :** పొదలకూరు పట్టణంలోని శ్రీనివాస లేఔట్ ప్రాంతంలో నిర్వహిస్తున్న జూద స్థావరంపై పోలీసులు శనివారం సాయంత్రం ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో జూదం ఆడుతున్న ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 6,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. జూదం వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## దగదర్తి ఎస్సైగా మహేంద్ర బాధ్యతలు స్వీకరణ



**దగదర్తి, మే 23, ప్రభాతవార్త :** దగదర్తి మండల ఎస్సైగా బి.మహేంద్ర శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన జంపాని కుమారన బదిలీ కాగా ఆయన స్థానంలో మహేంద్ర బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## వైఎస్సార్‌సీపీ స్టేట్ సెక్రటరీగా చేజర్ల సుబ్బారెడ్డి నియామకం



**ఉదయగిరి, మే 23, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి యువనేత మేకపాటి అభినవరెడ్డి ఆశీస్సులతో వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ స్టేట్ సెక్రటరీగా చేజర్ల సుబ్బారెడ్డిని నియమించడం ఉదయగిరి నియోజకవర్గంలో2029లో వైఎస్సార్‌సీపీని గ్రామ స్థాయినుంచి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేసి పార్టీని గెలిపించడంలో ముందు ఉంటానని ఆయన అన్నారు. ప్రజలు చాలా సంతో షరంగా ఉన్నారని వైఎస్సార్‌సీపీనాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## ఆక్రమణదారుల కబంధహస్తాల్లో
# వరద రక్షణ గోడ

**: గ్రామ రెవెన్యూ అధికారుల సమక్షంలోనే అక్రమ తవ్వకాలు?**
**: రాజకీయ అండతో వేల ఎకరాల పంట భూములకు ముప్పు**



**విడవలూరు, మే 23 ప్రభాతవార్త:** మండలంలోని దంపూరు పంచాయతీ, గోల్కొండ తోపు గ్రామంలోని పైడేరు వాగు కట్ట అక్రమార్కుల కబంధహస్తాల్లో చిక్కుకుంది. వేల ఎకరాల పంట భూములను వరదల బారి నుండి కాపాడే ఈ ప్రధాన రక్షణ గోడపై ఓ వ్యక్తి కన్నేశాడు. అధికార పార్టీకి చెందిన స్థానిక నేతల అండదండలతో, ఏకంగా వాగు కట్టను నరికి తన సొంత పొలంలో కలిపేసుకున్న వైనం ఇప్పుడు స్థానికంగా సంచలనం రేపుతోంది. అధికారుల మౌనం.. అనుమానాలకు తావు ఈ అక్రమ తవ్వకాలు స్థానిక గ్రామ రెవెన్యూ అధికారుల సమక్షంలోనే జరిగాయని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల కనుసన్నల్లోనే ఈ అక్రమం జరగడం వల్లే, ఫిర్యాదులు చేసినా ఎవరూ స్పందించడం లేదని వారు ఆరోపిస్తున్నారు. రాజకీయ నేతల ఒత్తిడి, అధికారుల అండదండలతో వాగు కట్టను నాలుగు అడుగుల వెడల్పు మేర తొలగించి, రెండు ఎకరాల పొడవునా భారీ తవ్వకాలు చేపట్టారు. లక్షల ఎకరాల పంటకు పొంచి ఉన్న ముప్పు పైడేరు వాగు కట్టను ధ్వంసం చేయడం వల్ల రాబోయే వర్షాకాలంలో వాగు పొంగి, చుట్టుపక్కల ఉన్న వేలాది ఎకరాల పంట భూములు నీట మునిగే ప్రమాదం ఉందని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పచ్చని పంట పొలాలను కాపాడాల్సిన వాగును ఆక్రమణదారులకు అప్పగిస్తారా? అని స్థానికులు అధికారులను నిలదీస్తున్నారు. నిమ్మకు నీరెత్తినట్లు అధికార యంత్రాంగం ఘటనపై ఫిర్యాదులు అందినప్పటికీ, అధికారులు కేవలం నామమాత్రంగా పరిశీలన చేసి చేతులు దులుపుకున్నారు. ధ్వంసమైన కట్టను పునరుద్ధరించకపోగా, అక్రమార్కులపై చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. రాజకీయ నేతల అండదండలు ఉండటంతో, కింది స్థాయి అధికారులు భయపడుతున్నారా? లేదా లంచాల మత్తులో తలదించుకున్నారా? అన్నది ఇప్పుడు గ్రామస్తుల మధ్య చర్చ నీయాంశంగా మారింది. ప్రభుత్వాన్ని కోరుతున్న రైతులు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, వాగు కట్టను ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తవ్వకాలు జరిపిన ప్రాంతాన్ని తిరిగి యథాతథ స్థితికి తీసుకురావాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



## నార్తు రాజపాలెం పంచాయతీలో టెండర్ల ప్రక్రియ పూర్తి

**:జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కేటాయింపులు**
**:వెల్లడించిన ప్రత్యేక అధికారి, తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి**



**కొడవలూరు, మే 23 ప్రభాతవార్త:** మండలం నార్తు రాజపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. శనివారం నిర్వహించిన ఈ ప్రక్రియను స్థానిక తహశీల్దార్, పంచాయతీ ప్రత్యేక అధికారి కె. స్ఫూర్తి రెడ్డి పర్యవేక్షించారు. దరఖాస్తుల వివరాలు.. పంచాయతీ కార్యాలయం విడుదల చేసిన టెండర్ నోటిఫికేషన్ మేరకు అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో భాగంగా తొలి ఐదు అంశాలకు సంబంధించి ఒక్కో అంశానికి రెండు చొప్పున మొత్తం 10 దరఖాస్తులు అందగా, ఆరో అంశానికి సంబంధించి మూడు దరఖాస్తులు దాఖలయ్యాయి. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి కె. స్ఫూర్తి రెడ్డి మాట్లాడుతూ..''టెండర్ల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాం. అందిన దరఖాస్తుల వివరాలను జిల్లా అధికారులకు నివేదిస్తాం. వారి ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు టెండర్ దక్కించుకున్న వారికి పనులు కేటాయిస్తాం'' అని తెలిపారు. నిబంధనల ప్రకారం అత్యధిక బిడ్ దాఖలు చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వై.విజయ్ కుమార్ , దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు



**అల్లూరు, మే 23 ప్రభాతవార్త :** అల్లూరు నగర పంచాయితీ పరిధిలోని కోనేరు సెంటర్ వెంగన గుంట ప్రాంతాల్లో శనివారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ ఆపరేషన్ క్లీన్‌స్వీప్ ఏపి కార్యక్రమంలో భాగంగా మే 23నుంచి జూన్ 20వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రతిరోజూ అన్ని ప్రధాన వీధులలో మరియు కూడళ్ళ వద్ద ఉన్న చెత్త చెదారం తొలగించడం డ్రైన్లు పూడిక తీసి దూరంగా చేరవేయడం జరుగుతుందని తెలిపారు. నగర పంచాయితీ టిడిఓ వరప్రసాద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సౌఖ్య, నవీన్‌కుమార్, సచివాలయ సిబ్బంది జ్యోతి ప్రసాద్‌బాబు, కిరణ్‌కుమార్, లక్ష్మి, హారిక, గీత, శానిటేషన్ మేస్త్రీ రమణయ్య, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ముస్లిం మత పెద్దలతో బక్రీదు పండుగ సందర్భంగా సమావేశం



ఉదయగిరి, మే 23, ప్రభాతవార్త మండల కేంద్రమైన ఉదయగిరి పోలీసు స్టేషన్ నందు శనివారం విశ్వకర్మ హిందూ పరిషత్ సభ్యులకు, ముస్లిం మత పెద్దలకు సమావేశం ఏర్పాటు చేసి బక్రీదు పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గోవధ జరగకుండా పీస్ కమిటీని ఏర్పాటు చేసి వారికి తగు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలకు ఈ సమావేశంలో చోటు కల్పించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు విశ్వహిందూ పరిషత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాపూరు ఆర్టీసిలో బస్సు సర్వీసులు పెంచాలి



రావూరు, మే23ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరు ఆర్టీసి డిపోలో బస్సు సర్వీసులు పెంచాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు. గతంలో రాపూరు డిపోలో ఎక్కువ సర్వీసులు వుండటంతో ప్రయాణికులకు సౌకర్యంగా వుండేది. అయితే ఇప్పుడు బస్సు సర్వీసులు తగ్గించడంతో పాటు ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ప్రవేశపెట్టడంతో డిపోలో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. దీనికి తోడు డిపోలో బస్సు సర్వీసులు తగ్గించడంతో పలు ప్రాంతలకు వెళ్లే ప్రయాణికులు సరైన రవాణా సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆటోల వారికి డిమాండ్ పెరిగి ప్రయాణికులకు అధికభారం అవుతుంది. ఇప్పటికైనా జిల్లా ప్రజా రవాణా అధికారులు ప్రయాణికుల రద్దీకి తగ్గట్టుగా రవాణా సౌకర్యం పెంచే కార్యక్రమంలో బాగంగా రాపూరు డిపోకు నూతన సర్వీసులు కేటాయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## కోనలో నృసింహుని దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు

**...వైభవంగా నృసింహుని కళ్యాణోత్సవం..శ్రీవారికి రూ. 13,62,798 రాబడి**





పెంచలకోన(రావూరు), మే23ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో పెద్ద ఎత్తున శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులతో శనివారం ఆలయ ప్రాంగణం నిండిపోయింది. బ్రహ్మోత్సవాల అనంతరం వచ్చిన మూడవ శనివారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు కోనకు చేరుకొని తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకోని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్లవారుజామున స్వామి వారి మూల మూర్తికి ప్రత్యేకంగా అభిషేకం,గోపూజ, పూలాంగి సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారికి ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వైభవంగా స్వామి వారి కళ్యాణాన్ని ఆలయ అర్చక స్వాములు, వేదపండితులు వేదమంత్రోచ్ఛరణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి తిరుచ్చి ఉత్సవం, గిరిజన వాయిద్యాల నడుమ వేడుకగా నిర్వహించారు. అనంతరం స్వామి వారికి సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన, వసతి సౌకర్యాలతో పాటు,క్యూలైన్లలో భక్తులకు మంచినీరు,మజ్జిగ పంపిణీ వంటి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణ నిర్వహించారు.

శ్రీవారికి రూ.13,62,798 రాబడి శనివారం స్వామి వారికి భక్తుల ద్వారా రూ. 13,62,798 రాబడి వచ్చినట్లు ఆలయ ఉప కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి తెలిపారు. స్వామి వారి నిత్య అన్నదానానికి విరాళల రూపేణా రూ.1,80,918లు, శ్రీవారి అభిషేకం టిక్కెట్ల విక్రయం ద్వారా రూ. 36,750లు, నిత్య కళ్యాణం ద్వారా రూ, 84 వేలు, 100 రూపాయిల ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.3,84,000లు, దేవస్థానం వసతి ద్వారా రూ.15,500లు, తలనీలాలు 4,401 మంది సమర్పించగా తద్వారా రూ. 1,76,040 లు, లడ్డు ప్రసాదాల విక్రయం ద్వారా రూ. 4,46,430లు, పులిహోరా విక్రయం ద్వారా రూ.35,260లు,వాహనాల పూజల ద్వారా రూ.3,500 లు చొప్పున మొత్తం రూ.13,62,798 రాబడి వచ్చినట్లు జనార్ధన్ రెడ్డితెలిపారు. స్వామి వారి అన్న ప్రసాదాన్ని 1650 మంది స్వీకరించారని, రాత్రి 7 గంటల 20 నిమిషాల వరకు మొత్తం 14,995 మంది భక్తులు స్వామి,అమ్మవార్లను దర్శించుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీ నారాయణ, ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, అర్చక స్వాములు మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి, దేవస్థానం సిబ్బంది తదితరులున్నారు.

## జనవాసల మధ్య సెల్ టవర్ నిర్మాణం ఆపండి



**రాపూరు,మే23ప్రభాతవార్త :** మండలంలోని యంవిపురం పంచాయితీ పరిధిలోని నాయినపల్లి గ్రామంలో జనవాసల మధ్య నిర్మిస్తున్న సెల్ టవర్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని గ్రామానికి చెందిన పోత్తాపి మ స్తాన్ శనివారం రాపూరు రెవెన్యూ కార్యలయంలో సినియర్ సహాయకునికి వినతి పత్రం సమర్పి ంచారు. తమ గ్రామంలో జనావాసల మధ్య సెల్ టవర్ నిర్మాణం వల్ల భవిష్యత్తులో ప్రజలు అనేక ఇబ్బం దులకు గురి కావాల్సి వుంటుందని అందువల్ల ఈ సెల్ టవర్‌ను జనావాసాలకు దూరంగా నిర్మించాలని కోరారు.

# మహానాడుకు కార్యోన్ముఖులు కండి ఇది మనందరి పండుగ

**- మన మనసు నిండుగా జరిగే వేడుక**
**- ఉరకలెత్తే ఉత్సాహంతో సన్నద్ధం కండి**
**- మహానాడు పసుపు పండుగను వైభవంగా నిర్వహించేందుకు ఆత్మకూరు నియోజకవర్గంలో 11 క్లస్టర్లు ఏర్పాటు**
**- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**
**మహానాడు విజయవంతం పై ఆత్మకూరు నియోజకవర్గ ఐదు మండలాల**
**- తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలతో కీలక సన్నాహక సమావేశం నిర్వహించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



**ఆత్మకూరు మే 23 ప్రభాతవార్త** ఆధునిక టెక్నాలజీతో రాష్ట్రవ్యాప్తంగా 1850 పైచిలుకు కేంద్రాల్లో మహానాడు నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నాం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ ప్రసంగాలను ప్రతి క్లస్టర్‌లో ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పించాం. మహానాడు నిర్వహణకు ఆత్మకూరు నియోజకవర్గంలోని ఒక మున్సిపాలిటీ ఆరు మండలాల్లో ప్రత్యేకంగా 11 క్లస్టర్లు ఏర్పాటు చేశాం. ప్రతి మండలం, పట్టణం పరిధిలో పార్టీ శ్రేణులు, నాయకులు సమన్వయంతో పనిచేసేలా క్లస్టర్ వ్యవస్థను రూపొందించాం. మర్రిపాడు మండలంలో రెండు క్లస్టర్లు ఏర్పాటు చేసి, కృష్ణాపురం శిఠిదిలీ సమీపం లో మొదటి క్లస్టర్ మరియు మర్రిపాడు మండల కేంద్ర బాబా గార్డెన్స్ వద్ద రెండవ క్లస్టర్ మహానాడు వేదికలను సిద్ధం చేశాం. అనంతసాగరం మండలంలో చిలకలమర్రి మల్లెంకొండయ్య స్వామి ఆలయం సమీపం మొదటి క్లస్టర్, అనంతసాగరం నేషనల్ ఫంక్షన్ హాల్ వద్ద రెండవ క్లస్టర్ కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశాం.ఆత్మకూరు రూరల్ పరిధిలో శ్రీధర్ గార్డెన్స్ కన్వెన్షన్ హాల్ వద్ద, ఆత్మకూరు పట్టణంలో రవి తేజ కళ్యాణమండపంలో మహానాడు నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. ఏఎస్ పేటలో కామాక్షి కళ్యాణమండపం లో మొదటి క్లస్టర్ మరియు చిరమన గ్రామంలో రెండవ క్లస్టర్ కేంద్రాల ద్వారా పార్టీ శ్రేణులను మహానాడుతో అనుసంధానం చేస్తున్నాం. సంగం మండలంలో లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణమండపంలో మొదటి క్లస్టర్, సిద్ధిపురం సచివాలయం సమీప ప్రాంతాల్లో రెండవ క్లస్టర్ మహానాడు కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. చేజర్లలో డిగ్రీ కాలేజ్ వెనుక భాగంలో మహానాడు క్లస్టర్ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం.ప్రతి క్లస్టర్‌కు సమన్వయ బాధ్యతలు నిర్వహించే కోఆర్డినేటర్లను నియమించి, కార్యక్రమం విజయవంతం దిశగా బాధ్యతలు అప్పగించాం. ప్రతి వేదిక వద్ద ఎల్‌ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేసి, రాష్ట్ర నాయకత్వం ప్రసంగాలను ప్రత్యక్ష ప్రసారం చేసేలా చర్యలు తీసుకున్నాం.మహానాడు కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి



## రక్తపోటు పై విరివిగా అవగాహన కార్యక్రమాలు




**నెల్లూరు, మే 23, ప్రభాతవార్త-వైద్యం :** జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారిణి వి .సుజాత ఆధ్వ ర్యంలో మే 17 నుండి 23 వరకు రక్తపోటు వారోత్స వాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భా గంగా నెల్లూరులోని ఆర్టీసీ, రైల్వే స్టేషన్ పోలీ సు సిబ్బందికి ప్రత్యేక రక్తపోటు షుగర్ స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు . ఈ సంద ర్భం గా నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి వి.సుజాత , డి ఎల్ ఏ టి ఓ ఎస్ కే ఖాదర్ వలీ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది, ఎన్సీడీ సిబ్బంది పాల్గొన్నారు.డిఎం అండ్ హెచ్ ఓ హెచ్ ఓ వి.సుజాత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తపోటుపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రక్తపోటును నియంత్రించుకోవడంలో అలసత్వం వహిస్తే వివిధ వ్యాధుల బారినపడే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవ నశైలిని వ్యాయామం మరియు సరైన ఆహారపు అలవాట్లను కలిగి ఉండడం ద్వారా వ్యాధులకు దూరంగా ఉండి ఆరోగ్యంగా జీవించవచ్చని సూచించారు. అనంతరం పి ఓ ఎన్ సి డి, ఆర్ బి ఎస్ కే డా.అంసుదర్ మాట్లాడుతూ రక్తపోటు నివారణ నియంత్రణ మరియు ముందస్తు పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

## బిజ్జంపల్లి పాఠశాలలో మనబడి పిలుస్తోంది కార్యక్రమం



ఉదయగిరి, మే 23, ప్రభాతవార్త ఉదయగిరి మండల పరిధిలోని శనివారం బిజ్జంపల్లి పాఠశాలలో ఒక విద్యా ఉద్యమం అన్న మండల విద్యాశాఖ అధికారి ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి టి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బిజ్జంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బిజ్జంపల్లి ఉర్దూ, లింగమనేనిపల్లి పాఠశాలల పరిధిలోని గ్రామాలలో మన బడి పిలుస్తోంది ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ మన బడి పిలుస్తోంది కార్యక్రమం ఒక విద్యా ఉద్యమంలా కొనసాగించాలని తెలియజేశారు. మన బడి పిలుస్తోంది కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం 5 ప్లస్ వయసు గల విద్యార్థులను , ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. బిజ్జంపల్లి ప్రాథమిక పాఠశాల ఉర్దూ పాఠశాల పరిధిలో ఇద్దరు విద్యార్థులను, లింగమనేని పాఠశాల పరిధిలో ఇద్దరు విద్యార్థులను చేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు షేక్ నాయబ్ బ్రహ్మయ్య, నయీమా, బిజ్జంపల్లి ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ హుమేరా, సీఆర్ఎంటీలు పాల్గొన్నారు.

## దుర్గంపల్లి అంగన్‌వాడీ కేంద్రం నందు కిశోరి వికాసం కార్యక్రమం



**ఉదయగిరి, మే 23, ప్రభాతవార్త** మండల పరిధిలోని కొండయ్యపాలెం పంచాయతీలో గల దుర్గంపల్లి అంగన్‌వాడీ కేంద్రం నందు శుక్రవారం కిశోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా సీడీపీవో పుణ్యవతి మాట్లాడుతూ చిన్న పిల్లలకు బాల్య వివాహాలు జరగకుండా కిశోర్ బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించారు. అలాగే పౌష్టికాహారం గురించి క్లుప్తంగా వివరించారు. పిల్లల్లో శ్యామ్ మ్యామ్ గురించి వివరించారు. పిల్లల తల్లిదండ్రులతో పౌష్టికాహారం అందుతుందా లేదా అని పిల్లల తల్లిదండ్రులను అవగాహన కల్పించారు. కిశోర్ వికాసం అంటే వేసవి సెలవులలో కిశోర్ బాలికలకు అవగాహన కల్పించడం శుక్రవారం రోజు ఆర్థిక నిర్వహణ గురించి సీడీపీవో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీఏవ వాణి, అంగన్‌వాడీ కార్యకర్త కే.అనిత, సహాయకురాలు బి.విమల కిశోర్ బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదుకు కృషి చేయాలి

## అకడామిక్ మానిటరింగ్ అధికారి సుధీర్ బాబు

**పొదలకూరు, మే 23, ప్రభాతవార్త :** బడి పిలుస్తోంది స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును గణనీయంగా పెంచాలని జిల్లా అకడామిక్ మానిటరింగ్ అధికారి జి సుధీర్ బాబు తెలిపారు. పొదలకూరు మండలంలోని ప్రభగిరి పట్నం గ్రామ పంచాయతీలో మెయిన్ పాఠశాల, ఎస్సి కాలనీలో విద్యార్థుల నమోదు, ఇంటింటికి వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న 5 సంవత్సరాల నిండిన 1 విద్యార్థులను 12 మందిని, ప్రైవేటు పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించి 11 మందిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. రాబోవు విద్యా సంవత్సరం నాటికి ప్రభగిరిపట్నం (మెయిన్) పాఠశాల తరగతి గదులను, పాఠశాల ఆవరణంను ఆకర్షణీయంగా తయారు చేయడానికి సుముఖత వ్యక్తం చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయుల్ని ఉపాధ్యాయుని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రేణుక, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.



# ఇటుక బట్టీలలో బాల కార్మికులపై అధికారుల తనిఖీలు

**తోటపల్లి గూడూరు, మే 23, ప్రభాతవార్త:** మండలంలోని వరిగొండ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఇటుక బట్టీలలో బాల కార్మికులు పనిచేస్తున్నారనే సమాచారం అందడంతో కార్మిక శాఖ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శిశు సంరక్షణ విభాగం, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, గ్రామ పంచాయతీ అంగన్వాడీ కార్యకర్తలను వెంట తీసుకొని ఇటుక బట్టీలను పరిశీలించారు. తనిఖీల సమయంలో అక్కడ ఎలాంటి బాల కార్మికులు పనిచేస్తున్నట్లు గుర్తించలేదని అధికారులు తెలిపారు. అక్కడ పనిచేస్తున్న కార్మికులతో అధికారులు మాట్లాడి, ప్రస్తుత వడగాలుల పరిస్థితుల్లో యజమానులు తాగునీరు, నీడ, విశ్రాంతి వంటి కనీస సౌకర్యాలు కల్పిస్తున్నారా లేదా అనే విషయాలను తెలుసుకున్నారు. కార్మికుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని యజమానులకు సూచించారు. ఇటుక బట్టీలలో కార్మికులకు అవసరమైన సౌకర్యాలు ఉన్నాయా లేదా అనే అంశాన్ని అధికారులు పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ తనిఖీలలో రామారావు కార్మిక శాఖ అధికారి, రంగమ్మ సమగ్ర శిశు అభివృద్ధి సేవల పర్యవేక్షకురాలు, మంజుల బాలల సంరక్షణ విభాగం జిల్లా పరిరక్షణ అధికారి, పావని బాలల సంరక్షణ విభాగం సామాజిక కార్యకర్త, శంకరయ్య బాలల సంక్షేమ సేవల ప్రాజెక్టు సమన్వయకర్త పాల్గొన్నారు.



# వివాహేతర సంబంధం నేపథ్యంలో దారుణ హత్య

**– ముగ్గురు నిందితులు అరెస్టు**

**వింజమూరు, మే 23, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని వింజెటమ్మ కొండ ఆలయ సమీపంలో పాలవాగు వద్ద ఈనెల 16న జరిగిన మేదరమెట్ల శ్రీకాంత్(32) హత్య కేసును పోలీసులు ఛేదించారు. వివాహేతర సంబంధమే ఈ హత్యకు కారణమని కలిగిరి సీఐ పి.సుబ్బారావు వెల్లడించారు. శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీఐ మాట్లాడుతూ హత్యకు కారకులైన వాకాటి హరిబాబు, మూలి వెంగమ్మ ప్రదీప్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం నాగిరెడ్డిపాలెంకు చెందిన వెంగమ్మ వీర్నకల్లు గ్రామానికి చెందిన మేదరమెట్ల శ్రీకాంత్‌ను వింజెటమ్మ కొండ సమీపానికి రమ్మని ఫోన్ చేసి పిలిపించింది. అక్కడ ముందుగానే వేచి ఉన్న వీర్నకల్లు గ్రామానికి చెందిన హరిబాబు, ఏఎస్‌పేట మండలం కాకర్లపాడుకు చెందిన ప్రదీప్‌లు శ్రీకాంత్‌పై దాడి చేసి కత్తితో పొడిచి హత్య చేశారు. అనంతరం అనుమానం రాకుండా మృతదేహాన్ని ముళ్ళపొదల్లో పడేసి అక్కడి నుంచి పరారయ్యారు. నాగిరెడ్డిపాలెంకు చెందిన వెంగమ్మతో మృతుడు శ్రీకాంత్‌కు గత మూడేళ్లుగా సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అదే సమయంలో వెంగమ్మకు వీర్నకల్లు గ్రామానికి చెందిన వాకాటి హరిబాబు, ఏఎస్‌పేట మండలం కాకర్లపాడుకు చెందిన ప్రదీప్‌తోనూ సన్నిహిత సంబంధాలు కొనసాగుతున్నాయి. ఈ వివాహేతర సంబంధాల నేపథ్యంలో తలెత్తిన విభేదాలతోనే పథకం ప్రకారం హత్య చేసినట్లు విచారణలో తేలిందన్నారు. జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల ఆదేశాల మేరకు, కావలి డీఎస్పీ సూచనల మేరకు వింజమూరు ఎస్సై మాదాల ఉమామహేశ్వరరావు, కలిగిరి ఎస్సై ఉమాశంకర్ ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్లూసన టీం సహాయంతో సమగ్రంగా దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించి అరెస్టు చేశామని సీఐ వెల్లడించారు. ఈ కేసును ఛేదించడంలో వింజమూరు ఎస్సై మాదాల ఉమామహేశ్వరరావు, కలిగిరి ఎస్సై ఉమాశంకర్, సిబ్బంది కీలకంగా వ్యవహరించారని సీఐ అభినందించారు. వింజమూరు ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉమామహేశ్వరరావు ఎంతో బాధ్యతాయుతంగా పని చేసి నిందితులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు.



# తండ్రి కలను నెరవేర్చిన కుమార్తె దామిశెట్టి సుభాషిణి

**కావలి, మే 23 ప్రభాతవార్త :** కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు స్వర్గీయ దామిశెట్టి శ్రీనివాసనాయుడు కన్న కలలను తన కుమార్తె దామిశెట్టి సుభాషిని నెల్లూరు న్యాయస్థానంలో వాదనలు వినిపిస్తూనే, పరిశోధన గ్రంథంతో విశ్వ విద్యాలయంలోనూ తన సత్తా సాటి న్యాయస్థానంల డాక్టరేట్ అందుకుని నెరవేర్చి అందరి ప్రశంసలు పొందడం జరిగింది. కావలికి చెందిన న్యాయవాది దామిశెట్టి సుభాషిని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో డాక్టరేట్ అందుకుని, నెల్లూరు బార్ అసోసియేట్‌లో పిహెచ్‌డి సాధించిన తొలి మహిళా న్యాయవాదిగా చరిత్ర సృష్టించారు. ప్రొఫెసర్ టి.సీతాకుమారి మార్గదర్శకత్వంలో గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్(జిఎస్‌టి) ఇన్ ఇండియా ఎ క్రిటికల్ అనాలిసిస్ అనే అంశంపై సుభాషిణి పరిశోధన చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తున్న జిఎస్‌టి విధానంలోని లోటుపట్లు న్యాయపరమైన చిక్కులు, సంస్కరణలు అవసరాన్ని తన థీసిస్‌లో లోతుగా విశ్లేశించారు. వైవావోస్‌ను విజయవంతంగా పూర్తి చేయడంతో విశ్వవిద్యాలయం ఆమెకు డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈ ఘనతను తన తండ్రి స్వర్గీయ దామిశెట్టి శ్రీనివాసనాయుడుకి అంకితం చేస్తూ తన తండ్రి కలను నిజంచేశానని సుభాషిణి భావోద్వేగంతో ప్రకటించారు. వృత్తి బాధ్యతలతో పాటు పరిశోధన కొనసాగించడం సవాలే అయినా ఆయన ఇచ్చిన ధైర్యమే నన్ను ముందుకు నడిపింది అని ఆమె తెలిపారు. కోర్టు వాదనలు, క్లయింట్ కేసుల మధ్య సమయం కేటాయించి పిహెచ్‌డి పూర్తి చేయడం యువ నాయ్యవాదులకు, ముఖ్యంగా మహిళా లాయర్లకు కొత్త మార్గాని చూపిస్తోంది. న్యాయ వృత్తిలో మహిళల భాగస్వామ్యానికి ఇది ఒక మైలురాయి. జీఎస్‌టిపై అమె చేసిన విమర్శనాత్మక అధ్యయనం భవిష్యత్తులో విధాన నిర్ణేతలకు, న్యాయ విద్యార్థులకు ఉపయుక్తంగా నిలుస్తుందని నిపుణలు భావిస్తున్నారు. ఈ సందర్భాన్ని పురష్కరించుకొని ఆమె సోదరులు డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మెన్ దామిశెట్టి సురేస్‌బాబు, సెక్రటరీ దామిశెట్టి సుధీర్‌నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ టివి.రావు మరియు సిబ్బంది అభినందనలు తెలిపారు.



# నాపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**కావలి, మే 23 ప్రభాతవార్త :** నాపై దాడిచేసి నన్ను చంపేందుకు ప్రయత్నం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించి వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని బోగోలు మండలం విశ్వనాథరావుపేటకు చెందిన డబ్బేరు శ్రీధర్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక జర్నలిస్టు క్లబ్ నందు ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ నేను గత రాత్రి బిట్రగుంట నుంచి విశ్వనాథరావు పేటకు మోటారు సైకిల్‌పై వెలుతుండగా నావెనుక నుంచి ఓ బైర్‌పై పోలీస్ సైరన్ మోగిస్తుండగా మీరు ఎవరు అని ప్రశ్నించినందుకు అకారణంగా నాతో వాదనకు దిగి దాడి చేశారని తెలిపారు. అంతటితో ఆగకుండా మరల వారు మా ఇంటి మీదకు పందిమంది మహిళలు,పదిమంది యువకులు వచ్చి మారణాయుదాలతో దాడిచేసి గాయపరిచి రక్తస్రాం వచ్చేవరకు కొట్టారని తెలిపారు. నన్ను దాడిచేసిన వారిలో షేక్ ఖాజారసూల్, ఖలీల్, షేక్ అంజాద్ అనే వారు ఉన్నారని మరికొందరు ఎవరో నాకు తెలియదని తెలిపారు. జరుగుతున్న విషయం చూసి పక్కంటి వారు నన్ను కాపాడారని తెలిపారు. వెంటనే కావలి ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి చికిత్స పొందాలని అనంతరం నా ముక్కుకు తీవ్ర గాయాలు అవ్వడంతో కుట్టు కూడా వేశారని తెలిపరు. ఈ విషయంపై బిట్రగుంట పోలీసులకు ఫిర్యాదు చేశామని వారు హత్యాయత్నం కింద కేసు నమోదు చేయకుండా వేరే సెక్షన్‌తో కేసు పెట్టి మమా అనిపిచారని తెలిపారు. ఒక పత్రిక విలేకరిగా పనిచేస్తున్న నాపై జరిగిన దాడి ప్రత్యక్షంగా వీడియోలో ఉన్న పోలీసులు హత్యాయత్నం కింద కేసు నమోదు చేయకుండా బెయిల్‌బుల్ సెక్షన్‌లు పెట్టారని తెలిపారు. మాకే ఇలా జరిగితే సామాన్యుల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. నాపై దాడిచేసిన వారి నుంచి నాకు నా కుటుంబానికి ప్రాణహాని ఉందని నాకేమైనా జరిగిన ఎడల దానికి వారే బాధ్యత వహించాలని తెలిపారు. అలాగే పోలీసులు కూడా నాకు న్యాయంచేయాలని విజ్ఞప్తి చేశారు.



# ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టినప్పటి నుండి ఎక్కువ శాతం మత్స్యకారులు

**నెల్లూరు, మే 23, ప్రభాతవార్త –వైద్యం :** తెలుగుదేశం పార్టీలో అంకితభావంతో పని చేశారని మాజీ ఆప్కాబ్ ఛైర్మన్, తిరుపతి జిల్లా మత్స్యకార విభాగ అధ్యక్షులు ఆవుల మునిరత్నంలు పేర్కొన్నారు. శనివారం వారు స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మత్స్యకారుల కష్టాలు గుర్తించి, అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ అప్పటి నుండి ఇప్పటి వరకు మత్స్య కారులకు తెలుగుదేశం పార్టీ అండగా తెలుగుదేశం పార్టీకి మత్స్యకారులు అనుకూలంగా ఉంటున్నాము. ఏప్రిల్ 15వ తేదీ నుండి జూన్ 15వరకు సముద్రంలో వేట నిషేధం సమయం. వేట విరామ భృతి నగదు రూపంలో అందించిందే తెలుగుదేశం ప్రభుత్వం 2014–2019 సంవత్సరంలో రూ. 4వేలు ఇప్పుడు కూటమి ప్రభుత్వం రూ.20వేలు ఇస్తుంది. ఈనెల 19న కావలి నియోజకవర్గం, తుమ్మలపెం వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మత్స్యకారుల కుటుంబాలతో మమేకమై పండుగవాతావరణంలో మత్స్యకారుల సేవలో కార్యక్రమాలను జరుపుకున్నాము. వేట విరామ భృతి కింద ఒక్కో మత్స్యకార కుటుంబానికి రూ.20వేలు చొప్పున రాష్ట్రం లోని 1,30,796 కుటుంబాలకు రూ.261.5 కోట్ల ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పంపిణీ చేశారు. అంతే కాకుండా రాష్ట్రంలోనితీర ప్రాంత మత్స్యకారుల కుటుంబాలు అభివృద్ధి చెందాలంటే, జీవన ప్రమాణాలు పెరగాలంటే ఆధునిక పద్దతులలో వేట సాగించాలనే ఉద్దేశంతో ఈ తీరం మనది – బోటు మనది– వేట మనది అనే నినాదంతో ముఖ్యమంత్రి 60 శాతం సబ్సిడీతో 200 మెకనైజడ్ బోట్లు మంజూరు చేశారు. మిగిలిన 40 శాతం బ్యాంకుల రుణాల ద్వారా అందిస్తామన్నారు. మత్స్యకారుల మహిళలు వ్యాపార అభివృద్ధి కొరకు నైపుణ్య శిక్షణ ఇస్తానన్నారు. జువ్వలదిన్నె షిపింగ్ హార్బర్, రామాయపట్నం పోర్టు మధ్య కనెక్టివిటి రోడ్డును నిర్మిస్తామన్నారు. కావలి నియోజకవర్గంలో మత్స్యకారుల గ్రామాల నుండి సముద్రానికి వెళ్లే రహదారుల కోసం రూ.6.25 కోట్లు బంకింగ్ హోమ్ కాలువ పూడిక తీతకు రూ.6.90 కోట్లు మంజూరు చేశారు. ఆక్వా రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు సబ్ స్టేషన్‌ను నిర్మిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్న మత్స్యకారుల విషయంలో ఎంతో చేస్తూ సహాయ సహకారాలు అందిస్తున్నారు.రాష్ట్ర మత్స్యకారులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఉన్నఆదరణ అభిమానానికి రాష్ట్ర మత్స్యకారుల తరుపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. అలానే తెలుగుదేశం పార్టీకి కూడా తుమ్మలపెంటలో జరిగిన మత్స్యకారుల సేవలో కార్యక్రమం విజయవంతం చేసిన జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎంఎల్‌సీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ, మత్స్యశాఖ అధికారులకు మత్స్యకారుల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ముఖ్యంగాకావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు బీద రవిచంద్రకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాము.మత్స్యకార సేవలో కార్యక్రమానికి తరలివచ్చిన మత్స్యకార కుటుంబ బంధువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార నాయకులు భక్తాని శ్రీను, భాస్కర్ వావిళ్ళ, రాజా, కొండూరు గోపి, వినయ్, వరదరాజులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయితీ కార్యాలయము, ఇనమడుగు

కోవూరు మండలం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్.ఓ.సి.నెం.01/2026 తేది: 23.05.2026

## టెండరు ప్రకటన

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, కోవూరు మండలము, ఇనమడుగు గ్రామ పంచాయితీ 2026–2027 సం॥నకు చెందిన ఈ క్రింది షెడ్యూల్‌లో తెలిపిన ఐటములు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లలో పాల్గొనదలచిన వారు తేది 30.05.2026 శనివారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3.30 గంటలకు హాజరు కాబడిన టెండరు దారుల సమక్షములో టెండర్లు తెరవబడును. ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారము ఆయా ఐటముల ఎదురుగా చూపిన ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతర వివరములు కార్యాలయము పనివేళలలో పంచాయతీ కార్యాలయములో పంచాయతీ కార్యదర్శిని వారిని సంప్రదించవలెను.

| వ.నెం. | టెండర్ వివరములు | ధరావత్తు |
|---|---|---|
| 1. | తేది.01.04.2026 నుండి 31.03.2027వరకు గ్రామ పంచాయితీ ఏరియాలో పారిశుధ్య పనులు నిర్వాహణకు ప్రతి నిత్యం (8) ఎనిమిది మందిని, పారిశుధ్య పనులు నిర్వాహణకు శానిటరి మెస్త్రి (1) ఒకరు, వీధి విద్యుత్ దీపముల నిర్వహణ (1) ఒకరు, మంచినీటి సరఫరా నిర్వహణ స్కీము పనులు చేయుటకు (1) ఒకరు, డేటా ఎంట్రీ ఆపరేటర్ (1) ఒకరు, ట్రాక్టర్ డ్రైవర్ పోస్ట్ (1) ఒకరుపైప్ లైన్ రిపేర్లు చేయుటకు ఫిట్టర్ (1) మొత్తం వెరశి 14 మందిని దినసరి కూలీ పై సిబ్బందిని సరఫరా చేయుటకు ఒక రోజుకు ఒక్కరికి కూలి రేటు పొందుపరచి టెండరు దాఖలు చేయగలరు.(షరతులు వర్తించును). GO MS NO.551 Dt: 27.03.1999 నిబంధనలకు లోబడియుండవలెను గమనిక:షరతులు వర్తించును పై టెండర్లు ఆమోదము తెలుపుటకు లేదా రద్దు పరచుటకు గాని తుది నిర్ణయము పంచాయతీ వారిది టెండరు తేదీ నాడు సెలవు దినము ప్రకటించిన యెడల మరుసటి రోజు కార్యాలయము పనివేళలో స్వీకరించబడును. విధి నిర్వాహణలో ఏదైన ప్రమాదములు జరిగిన పంచాయతీ వారు బాధ్యులు కారు, ఎటువంటి నష్ట పరిహారం చెల్లించబడదు. | రూ.500 |
| 2 | 2026–2027సం॥నకు ప్రజారోగ్యం సిబ్బందికి అవసరమగు బ్లీచింగ్ పౌడర్, సున్నం, ఫినాయిల్, పురికొస, గడలు,టెంకాయపుల్లల చీపర్లు మరియు పారిశుద్ధ్య వస్తువుల విడిభాగములు దఫాలు వారిగా సప్లయి చేయుటకు | రూ.100 |
| 3 | 2026–2027 సం॥నకు పి.డబ్ల్యు.ఎస్ స్కీమ్ విడిభాగములు దఫాలు వారిగా సప్లయి చేయుటకు | రూ.100 |
| 4 | 2026–2027 సం॥నకు మోటారు రీవైండింగ్ మరియు రిపేర్లు చేయుటకు (అనుభవంగల మెకానికల వారిచే) | రూ.100 |
| 5 | 2026–2027సం॥నకు గ్రామ పంచాయతీకి అవసరమగు ఎల్.ఎఫ్.బుక్స్ అండ్ ఫారమ్స్ అండ్ స్టేషనరి సామానులు సప్లయి చేయుట. | రూ.100 |

**సం/– బంకా శ్రీనివాసులు రెడ్డి,**
పంచాయతీ కార్యదర్శి, ఇనమడుగు గ్రామ పంచాయతీ, కోవూరు మండలము.

# మామిడి రైతులను ముంచిన ఈదురుగాల్లు, అకాల వర్షం

**బిట్రగుంట మే 23 ప్రభాతవార్త :** బోగోలు మండలంలో శుక్ర, శనివారాల్లో వీచిన ఈదురు గాల్లకు అకాల వర్షాలకు మామిడి రైతులకు తీరని నష్టం కలిగించింది. అసలే ఈ ఏడాది పంట దిగుబడి తక్కువ కావడంతో పాటు పంట చేతికి వచ్చే సమయానికి ఈదురుగాల్లవల్ల మామిడ కాయలంతా నేలకు రాలిపోయాయి దీంతో చేతికొచ్చిన పంట నేలపాలు కావడం పట్ల రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. మండలంలో ప్రధానంగా తీర ప్రాంతాల్లోని రైతులకు ఎక్కువగా నష్టం జరిగింది. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన మామిడి పంట రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.



# ఆర్థిక సమస్యలతో యువకుడు ఆత్మహత్య





**కోవూరు, మే23 ప్రభాతవార్త :** కోవూరు పట్టణంలోని కొత్తూరు ప్రాంతం సిరిచాపల వీధిలో నివాసం ఉంటున్న యువకుడు సునీల్(28) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలతో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈ మేరకు విషయం తెలుసుకున్న కోవూరు ఎస్సై ముత్యాలరావు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. కుటుంబ సమస్యలతో భార్యా బిడ్డలు అలిగి పుట్టింటికి వెళ్లడంతో మనస్థాపానికి గురైన సునీల్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని సునీల్ సోదరి పోలీసులకు ఫిర్యాదు చేశారని ఈ సందర్భంగా ఎస్సై తెలిపారు.

# సైన్స్ ప్రయోగాలపై విద్యార్థులు దృష్టి పెట్టాలి





**కోవూరు, మే23 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శనివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు సైన్స్ ఉపాధ్యాయులు మురళి ఆధ్వర్యంలో సైన్స్ ప్రయోగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలను రూపొందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రంగారెడ్డి మాట్లాడుతూ ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులు పాల్గొనడం వలన వారిలో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా డ్యాన్స్ క్లాసులు కూడా ప్రత్యేకంగా తీసుకుని విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఐ. భాస్కర్‌రావు, ఎం. చలపతిరావు, బి. శ్రీశైల, రిటైర్డ్ ఉపాధ్యాయులు పుల్లయ్య, నారాయణమూర్తి, గ్రంథాలయ బాండాగారి జె. సురేంద్రరెడ్డి, తదితరులు ఉన్నారు.

# సప్లమెంటరీ పరీక్షా పత్రాలు వచ్చేశాయి

**కోవూరు, మే23 ప్రభాతవార్త :** కోవూరులోని పోలీస్ స్టేషన్‌లో శనివారం ఈ నెల 25వ తేది నుంచి జరగనున్న పదవ తరగతి సంబంధించి ప్రశ్నా పత్రాలు గట్టి బందోబస్తు మధ్య పోలీస స్టేషన్‌కు చేరుకున్నాయి. ఈ మేరకు పదవ తరగతి పరీక్షలకు సంబంధించి వచ్చిన ప్రశ్నా పత్రాలను ట్రంకు పెట్టెలో భద్రపరిచి సీలు వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి పరీక్షలకు సంబంధించిన చీఫ్‌లు, సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.



# టెండర్ల వాయిదా.. కాంట్రాక్టర్ల ఆగ్రహం

**: నిరాశతో వెనుదిరిగిన దరఖాస్తుదారులు**

**కొడవలూరు, మే 23 ప్రభాతవార్త:** రేగడిచెలిక గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించాల్సిన టెండర్ ప్రక్రియను చివరి నిమిషంలో వాయిదా వేయడంతో కాంట్రాక్టర్లు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం నుంచే పలువురు కాంట్రాక్టర్లు పంచాయతీ కార్యా లయానికి చేరుకుని అవసరమైన ధృవ పత్రాలు, టెండర్ ఫారాలు సిద్ధం చేసుకుని టెండర్లు తెర వాలని ఎదురుచూశారు. అయితే కార్యాలయం వద్ద "కొన్ని కారణాల వల్ల టెండర్ ప్రక్రియ వాయిదా వేయడమైనది" అంటూ నోటీసు పెట్టడంతో దరఖాస్తుదారులు నిరాశకు గురయ్యారు. ముందస్తు సమాచారం లేకుండా టెండర్లు వాయిదా వేయడం వల్ల సమయం, డబ్బు వృథా అయిందని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తదుపరి తేదీపై స్పష్టత లేకపోవడంతో అసంతృప్తితో వెనుదిరిగారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారుడు దేవనబోయిన శివకుమార్ మాట్లాడుతూ, ఎంతో ఆశతో టెండర్ వేయాలని సిద్ధమై వచ్చామని, చివరి నిమిషంలో వాయిదా వేసినట్లు చెప్పడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తుగా సమాచారం ఇచ్చి ఉంటే ఇబ్బందులు తప్పేవని అన్నారు. ఈ వాయిదా వేయడం వల్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, టెండర్ ప్రక్రియలో పారదర్శకత ఉండాలని స్పష్టం చేశారు. పంచాయతీ కార్యదర్శి వివరణ కొన్ని అనివార్య కారణాల వల్ల పంచాయతీ టెండర్ ప్రక్రియను వాయిదా వేయడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి నారాయణ తెలిపారు. ఈ విషయమై నోటీసు బోర్డులు ఏర్పాటు చేశామని చెప్పారు. తదుపరి టెండర్ ప్రకటన తేదీని ప్రత్యేక అధికారికి తెలియజేసి, వారి ఆదేశాల మేరకు ప్రకటన విడుదల చేస్తామని వెల్లడించారు.



# మంచి మనసు చాటుకున్న డాక్టర్లు పార్థసారధి రాజు, ఉషారాణి

**కావలి, మే 23 ప్రభాతవార్త :** కావలి పట్టణ నివాసులు స్వర్గీయ గోళ్ళ గుణపతి దేవి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు డాక్టర్ పార్థసారధి రాజు, కోడలు ఉషరాణి మనవరాలు డాక్టర్ జాహ్నవిలు సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు శనివారం అల్పాహార భోజన ఏర్పాటు చేయడంతో పాటు మంచినీటి వసతిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమసంస్థ కార్యాలయంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీస్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు నెలరోజులు నుంచి మంచినీటి వసతిని ఏర్పాటు చేయడంలో పాటు విద్యార్థలకు అల్పాహారం భోజనం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. తమయొక్క సంస్థ ద్వారా ఒక అమ్మాయిని దత్తత తీసుకుని చదివిస్తూ మంచి మనసు చాటుకున్నారని తెలిపారు. తమ యొక్క సంస్థ ద్వారా డాక్టర్ పార్థసారధి రాజు, డాక్టర్ ఉషారాణి దంపతులకు వారి కుమార్తె డాక్టర్ జాహ్నవికి ధన్యవాదాలు తెలిపారు. స్వర్గీయ గోళ్ళ గుణపతి దేవి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనస్పూరితగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.



# నేడు పదవ తరగతి విద్యార్థుల అభినందన కార్యక్రమం

**కావలి, మే 23 ప్రభాతవార్త :** నేడు ఉమ్మడి నెల్లూరు జిల్లా సంత్‌గాడ్గే బాబా అభ్యుదయ వేదిక ఆధ్వర్యంలో పదవ తరగతిలో అత్యంత ప్రతిభ కనపరచిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.రమణయ్య, జిల్లా ట్రెజరర్ చీపినాపి గురవయ్య సంఘ నేతులు బి.రాజశేఖర్, రమేష్‌లు కావలి పట్టణంలో శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు పట్టణంలో ఆర్టీసి వెనుక ఉన్న రోటరీక్లబ్‌లో పదవ తరగతిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో అత్యంత ప్రతిభ కనబరచి రజక విద్యార్థుల అభినందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధికసంఖ్యాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గత పదేళ్ళగా విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సహకరిస్తున్న దాతలు, విద్యావేత్తలు, మేధావులు, యువత తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.



# మహానాడు కార్యక్రమంపై సమావేశం

**కావలి, మే 23 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి సూచన మేరకు ఈనెల 27, 28తేదీల్లో జరిగే మహానాడు కార్యక్రమం ఏర్పాట్లకి సంబంధించి క్లస్టర్ స్థాయి సమావేశాన్ని క్లస్టర్ ఇన్‌చార్జ్ సోమశిల ప్రాజెక్టు మాజీ ఛైర్మెన్ కండ్లగుంట మదుబాబునాయుడు ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కోక్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జీలు, వార్డు ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు కో కన్వీనర్లు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో మహానాడు నిర్వహించే స్థలాన్ని పరిశీలించడం జరిగింది. రెండురోజులు భోజనం ఏర్పాట్లు టెక్నికల్ పనుల గురించి చర్చించుకోవడం జరిగింది. సమావేశానికి కెఎస్‌ఎస్ సభ్యులు పార్టీ అనుబంధ సభ్యులు, బూత్ కన్వీనర్లు, కోకన్వీనర్లు, వార్డు కమిటీ సభ్యులు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు వివిధ సీనియర్లు నాయకులను ఆహ్వానించుట గురించి చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంగినేని వెంకటేశ్వర్లు నాయుడు, ఇష్కవిక్రంరెడ్డి, ఆలా శ్రీను, షేక్,హజరత్, ఎస్‌డి.మస్తాన్, నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.



# యువకుని నేత్రదానం విషాదంలోనూ మరువని సామాజిక ధర్మం

**కావలి, మే 23 ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన కున్నం పార్థసారధిరెడ్డి(32) శనివారం తెల్లవారుజామున స్థానిక రైల్వేస్టేషన్‌లో రైలు దిగుతూ ప్రమాదవశాత్తు మృతి చెందడం జరిగింది. వారి తండ్రి పట్టణ ప్రముఖులు కున్నం వెంకటరమణారెడ్డి(ఆర్కేదాబా) విషాద సమయంలోనూ సామాజిక బాధ్యతను మరువకుండా రెడ్‌క్రాస్‌ను సంప్రదించి కుమారుని నేత్రాలను దానం చేశారు. నెల్లూరు ప్రభుత్వాసుపత్రి నేత్రనిధికి చెందిన జి.సునీల్‌కుమార్ కార్నియాలనుసేకరించారు. ఈ సందర్భంగా నేత్రదాత తండ్రి వెంకటరమణారెడ్డి, పినదండ్రులు వెంకట క్రిష్ణారెడ్డి, వెంకట శేషారెడ్డిలకు కావలి రెడ్‌క్రాస్ బాద్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా నెల్లూరు రెడ్‌క్రాస్ కాన్సర్ ఆసుపత్రి కోఆర్డినేటర్ కలికి శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ 50సార్లకు పైగా రక్తదానంచేసిన వెంకటరమణారెడ్డి అత్యంత విషాద సమయంలోనూ సామాజిక బాధ్యతను మరువకుండా నేత్రదానం చేసినందుకు ధన్యవాదములు తెలిపి నేత్రదాత కున్నం పార్థసారధిరెడ్డి నేత్రాలు మరో ఇద్దరి అంధులకు చూపు కల్పిస్తూ సజీవంగా ఉంటాయని పేర్కొన్నారు.



# మాకు న్యాయం జరగకపోతే పోరాటమే



**బిట్రగుంట మే 23 ప్రభాతవార్త** విధి నిర్వహణలో పలు సర్వేలలో, ఒక వార పత్రికలో పనిచేస్తూ విశ్వనాథరావుపేట పంచాయతీలో ఉన్న డబ్బిరు శ్రీధర్ అనే వ్యక్తిని పోలీస్ వ్యవస్థ న్యాయం చేయకపోతే తాము న్యాయపోరాటానికైనా సిద్ధమేనని శనివారం బిట్రగుంట ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు బిట్రగుంట ఎస్ ఐ రామకృష్ణ కు వినతిపత్రం సమర్పించారు. ఇందులోవారు పేర్కొంటూ డబ్బిరు శ్రీధర్ అనే వ్యక్తి ఒక వార పత్రికలో గత కొంతకాలంగా విలేఖరిగా పనిచేశారని, ప్రస్తుతం ఒక ప్రైవేటు సంస్థకు సర్వే ప్రతినిధిగా పనిచేస్తున్నారన్నారు. ఇటువంటి వ్యక్తిపై పోలీస్ హారన్ మోగించవద్దు అని హెచ్చరించినందుకు ఆ యువకులు వారి ఇంటికి పై తమ అనుచరులతో డబ్బిరు శ్రీధర్ ఇంటిపై దాడి చేయగా స్థానికులు అడ్డుకోవడంతో ప్రాణాపాయం తప్పిందన్నారు. ఇలాంటి దారుణ సంఘటనలు జరిగిన ఇంతకు బాధ్యులైన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు.

# రాజేంద్రనగర్ 132కేవీ సబ్ స్టేషన్ పనులను పరిశీలించిన ఎస్ఈ రాఘవేంద్రం

- నెల్లూరు నగర విద్యుత్ భవిష్యత్తుకు బలంగా మారనున్న రాజేంద్రనగర్ 132 కేవీ సబ్ స్టేషన్
- గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో 30 లక్షల యూనిట్ల అదనపు విద్యుత్ వినియోగం
- అధిక లోడును సమర్థంగా ఎదుర్కొంటున్న విద్యుత్ శాఖ ఎక్కడా కోతలు లేవు
- వినియోగదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి: అధికారులకు ఎస్ఈ ఆదేశాలు
- విద్యుత్ సమస్యల పరిష్కారానికి రాత్రింబవళ్లు పని చేస్తున్న సిబ్బంది
- విద్యుత్ శాఖకు వినియోగదారులు సహకరించాలని ఎస్ఈ రాఘవేంద్రం విజ్ఞప్తి



**నెల్లూరు, మే 23, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నగరంలోని రాజేంద్రనగర్‌లో నిర్మాణంలో ఉన్న 132 కేవీ సబ్ స్టేషన్ పనులను జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. సెప్టెంబర్ చివరి నాటికి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ట్రాన్స్‌కో అధికారులు ఎస్ఈకి తెలిపారు. **ఈ సందర్భంగా ఎస్ఈ కే.రాఘవేంద్రం మాట్లాడుతూ** రాజేంద్రనగర్ 132 కేవీ సబ్ స్టేషన్ పూర్తయిన తర్వాత ప్రస్తుతం అధిక లోడ్‌తో నడుస్తున్న వైఎంసీఏ, డీఆర్‌డీఏ, కోటమిట్ట, రాజేంద్ర నగర్ సబ్ స్టేషన్‌లపై గణనీయమైన లోడ్ రిలీఫ్ లభిస్తుందని తెలిపారు. ప్రస్తుతం వైఎంసీఏ సబ్ స్టేషన్‌పై దాదాపు 360 యాంపియర్ల వరకు గరిష్ట లోడ్ నమోదవుతోందని, గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం విద్యుత్ వినియోగం పెరిగిందన్నారు. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే జిల్లాలో దాదాపు 30 లక్షల యూనిట్ల అదనపు విద్యుత్ వినియోగం నమోదైందని, ఇంత భారీగా వినియోగం పెరుగుతుందని అధికారులు కూడా ఊహించలేదన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లాలో అనేక అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేశామని తెలిపారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా కొన్ని ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నప్పటికీ, పెరిగిన లోడ్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా సరఫరా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. చిన్న చిన్న అంతరాయాలు మాత్రమే నమోదవుతున్నాయని, వాటిని వెంటనే పరిష్కరించేందుకు అధికారులు, సిబ్బంది రాత్రింబవళ్లు అప్రమత్తంగా పని చేస్తున్నారని తెలిపారు. గతంలో ఒక్కో సెక్షన్‌లో ఇద్దరు నైట్ డ్యూటీ సిబ్బంది ఉండేవారని, ప్రస్తుతం పెరిగిన లోడును దృష్టిలో ఉంచుకుని ఒక్కో సెక్షన్‌లో నలుగురు సిబ్బందిని నైట్ డ్యూటీలో నియమించామని చెప్పారు. వినియోగదారులు ఫోన్ చేసినప్పుడు మర్యాదపూర్వకంగా స్పందించాలని, కరెంట్ అంతరాయం సమయంలో సరైన సమాచారం అందిస్తే వినియోగదారుల్లో విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. సబ్ స్టేషన్ సిబ్బంది, ఓఅండ్ఎం అధికారులు ప్రతి వినియోగదారుతో సానుకూలంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే వినియోగదారులు కూడా విద్యుత్ శాఖకు సహకరించాలని, అత్యవసర సరిస్థితుల్లో సహనం పాటించాలని, ఫిర్యాదులను అధికారికంగా నమోదు చేస్తే త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్ఈ కే.రాఘవేంద్రం విజ్ఞప్తి చేశారు. రాజేంద్రనగర్ 132 కేవీ సబ్ స్టేషన్ నెల్లూరు నగర విద్యుత్ వ్యవస్థకు ఒక గొప్ప వరమని, ఈ ప్రాజెక్టు పూర్తయితే నగరానికి దీర్ఘకాలికంగా నాణ్యమైన, స్థిరమైన విద్యుత్ సరఫరా అందించడంలో కీలక మైలురాయిగా నిలుస్తుందని ఎస్ఈ తెలిపారు.

**ఈదురు గాలుల ప్రభావంతో జిల్లాలో భారీగా విద్యుత్ స్తంభాల నష్టం** విద్యుత్ సమస్యల కోసం బిల్లుపై ఉన్న ఏఈ నంబర్‌కు సంప్రదించాలని వినియోగదారులకు సూచనగత రెండు రోజులుగా జిల్లాలో ఈదురు గాలులు వీస్తున్న కారణంగా కొన్నిచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 33 కేవీ పోల్స్ 2, 11 కేవీ పోల్స్ 112, ఎల్‌టి పోల్స్ 94 దెబ్బతిన్నాయని తెలిపారు. దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరిస్తున్నామని చెప్పారు. వినియోగదారులు విద్యుత్ సమస్యలు ఎదురైనప్పుడు తమ కరెంట్ బిల్లులో దిగువ భాగంలో ముద్రించిన సంబంధిత ఏఈ ఫోన్ నంబర్‌కు సంప్రదించాలని సూచించారు. ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(కనస్ట్రక్షన్) కే.పరంధామయ్య, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీధర్, డీఈఈ కిరణ్, ఏఈ రమణ పాల్గొన్నారు.

## మహానాడు వేడుకలను విజయవంతం చేద్దాం



**కోట, మే 23 ప్రభాతవార్త** ఈ నెల 27, 28 తేదీల్లో డిజిటల్ విధానంలో జరగనున్న మహానాడు వేడుకలను విజయవంతం చేద్దామని జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన కోటలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా నిర్వహించే మహానాడు వేడుకలను ఈసారి ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. క్లస్టర్ పరిధిలో నాయకులు, కార్యకర్తలు కలిసి మహానాడు వేడుకల్లో పాల్గొనాలని ఆయన కోరారు. ప్రతి నాయకుడు, కార్యకర్త ఇంటిపై పార్టీ జెండా ఎగరాలని సూచించారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రైతు భరోసా, పెన్షన్లు, ఉచితంగా వంట గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం లాంటి సంక్షేమ పథకాలే కాకుండా రాజధాని అమరావతి నిర్మాణం, ఇతర అభివృద్ధి పథకాలను పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించాలన్నారు. డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్నప్పటికీ ప్రతి కార్యకర్త కార్యక్రమంలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మధుయాదవ్, నౌషాద్, షంషుద్దిన్, దారా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌బికేఆర్ ఐఎస్‌టి లైబ్రేరియన్ కు డాక్టరేట్



**కోట,మే 23 ప్రభాతవార్త** కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల లైబ్రరీయన్ పూసపాటి రామిరెడ్డికి చిత్తూరు జిల్లాలోని ద్రవిడియన్ విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. ఆమేరకు శనివారం ఇంజినీరింగ్ కళాశాలలో కరస్పాడెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి లైబ్రరియన్ డాక్టర్ రామిరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ద్రవిడియన్ (కుప్పం) లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.అవినేని కిషోర్ పర్యవేక్షణలో తాను పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశానని ఈ సందర్భంగా రామిరెడ్డి చెప్పారు.దియాస్ ఆఫ్ ఓపెన్ ఎడ్యుకేషనల్ రిసోర్సెస్ ఇన్ సెలక్ట్ ఇంజనీరింగ్ కాలేజెస్ ఆఫ్ రాయలసీమ రీజియన్ (ఆంధ్రప్రదేశ్ )ఏస్టడీ అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు. ప్రిన్సిపల్ డాక్టర్, ఎం.శ్రీనివాసులు కూడా రామిరెడ్డిని అభినందించారు. ఇదే సందర్భంలో పలువురు వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు కూడా రామిరెడ్డిని అభినందించారు. ఈసందర్భంగా డాక్టర్ రామిరెడ్డి పలువురికి స్వీట్లును పంచే పట్టారు.

## రవీంద్రరెడ్డిని పరామిర్శించిన కోవూరు ఎమ్మెల్యే



**కోవూరు, మే23 ప్రభాతవార్త** : కోవూరు మండలం పా టూరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు రవీంద్రరెడ్డి సతీమణి ఇటీవల మృతిచెందింది.ఈ మేరకు శనివారం రవీంద్రరెడ్డి కుటుంబ సభ్యులను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాటూరులోని వారి గృ హానికి వెళ్లి పరామర్శించి తన సానుభూతిని తెలిపారు. ఈ సమయంలోనే గుండె దిటవు చేసుకుని ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు ఛైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థాన ఛైర్మన్ అశోక్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఆదాల శివారెడ్డి, చెముకుల కృష్ణచైతన్య, వీరేంద్ర చౌదరి, తదితరులు ఉన్నారు.

## పింఛన్ల పంపిణీలో పారదర్శకత పాటించాలి



**కోవూరు, మే23 ప్రభాతవార్త** : మండలంలోని అన్ని గ్రా మ సచివాలయాల పరిధిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న సచివాలయ ఉద్యోగులు వారికి కేటాయించిన ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి పారదర్శకంగా పింఛన్లు పంపిణీ చేసేలా తగు చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అ న్నారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయన మండలంలోని సచివాలయంలో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ మరింత వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా ఐవీఆర్ఎస్ కాల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించేలా తగు చొరవ తీసుకోవాల న్నారు. ముఖ్యంగా కోవూరు మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో గిరిజన కుటుంబాలకు సంబంధిం చిన పిల్లలు బడికి వెళ్లకుండా డ్రాప్ అవుట్స్ అవుతున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకుని అటువంటి వారిని గుర్తించి మండల విద్యాశాఖ అధికారులతో అనుసంధానం చేసుకుని వారందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. సచివాలయ ఉద్యోగులు విధులు బాధ్యతలు సక్రమంగా నిర్వహించి మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సమీక్షలో డిప్యూటీ ఎంపీడీవో సురేష్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## ప్రజలకు సంతృప్తి స్థాయిలో పాలన అందించాలి

### - జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్ల

**కోట, మే 23 ప్రభాతవార్త** జిల్లా ప్రజ లకు సంతృప్తిస్థాయిలో అన్ని శాఖల అధికారులు మెరుగైన పాలన అందించాలని కలెక్టర్ హిమాన్షుశుక్ల కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సం క్షేమ పథకాలు అర్హులకు చేరాలని సూ చించారు. విద్య, వ్యవసాయం, రోడ్లు, రెవెన్యూ, మండల పరిషత్, పంచాయతీరాజ్ శాఖ వంటి శాఖల అధికారులు జవాబు దారీతనంగా పనిచేయాలని కోరారు. జనాభా గణన 2027 తొలి దశ అయిన ఇళ్ల జాబితా మరియు ఇళ్ల గణన కార్యక్రమంలో ప్రతి కుటుంబం తప్పనిసరిగా భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఇళ్ల జాబితా, గణన కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేటర్లు క్షేత్రస్థాయి పర్యటన ఈ నెల 30వ తేదీతో ముగుస్తున్న సందర్భంగా ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరాలంటే జనాభా గణనలో సరైన వివరాలు నమోదు కావడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ఇప్పటివరకు తమ ఇంటి వివ రాలను నమోదు చేయించుకోని వారు బాధ్యతగా స్పందించి తమ ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు అందు బాటులో ఉండి ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలని సూచించారు. మన జనగణన-మన వికాసం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు వచ్చి మే 30వ తేదీలోగా తమ ఇంటి వివరాలు నమోదు చేయించుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కోట ఎంపిడిఓ ఆర్.దిలీప్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 50 శాతం సబ్సిడితో పశువుల దానా పంపిణీ



**బుచ్చి మే 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పెనుబల్లి గ్రామంలోని పశువులకు 50 శాతం సబ్సిడితో పశువుల దానా సరఫరా చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో దామరమడుగు వెటర్నరీ డాక్టర్ దాసరి కృష్ణ, టిడిపినాయకులుఉప్పల మహేంద్ర,జొన్నవాడ దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ కీలు కుప్పశ్రీనివాసులు,పెనుబల్లి విఆర్ఓ ఆర్‌శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఇఒలకి అపస్మా నేతల వినతి



**బుచ్చి మే 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం అపస్మా సభ్యులు మండల విద్యాశాఖాధికారులను కలిసి చైల్ట్ ఇన్ఫోలో నుండి ప్రవేటు పాఠశాల పేర్లను మా అనుమతి లేకుండా తీయొద్దని రాష్ట్ర అపస్మాపిలుపు మేరకు కోర్టు ఆర్డర్‌ని కమీషనర్ ఆర్డర్ అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీదర్,నియోజకవర్గ గౌరవాధ్యక్షులు రామసుబ్బారెడ్డి, మల్లేశ్వర్‌రెడ్డి, మంజూరు అహ్మద్ కృష్ణారెడ్డి తదితర కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి కమీటి సభ్యులు సహకరించాలి

### - పుట్టా సుబ్రమణ్యంనాయుడు



**బుచ్చి మే 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెంలో టౌన్‌లోని దుర్గానగర్ నందు వెలసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానము గౌరవాధ్యక్షులు పుట్టాలక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, ఆయన సతీమణి పుట్టా లక్ష్మీకాంతమ్మ 30 కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా పుట్టా సుబ్రమణ్యంనాయుడు మాట్లాడుతు దుర్గానగర్‌లో వెలసియున్న శ్రీకనకదుర్గ అమ్మవారికి 13 సంవత్సరాల నుండి బుచ్చిరెడ్డిపాళెం పరిసరప్రాంతాల ప్రజలకు కోరిన కోరికలు తీరుస్తు భక్తుల పాలిట కొంగు బంగారమై విరాజిల్లు తున్నారని భక్తులు ఆమ్మవారిని దర్శించుకొని అమ్మవారి కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని ఆయన కోరారు. అమ్మవారి ట్రస్టు బోర్డు కమీటి సభ్యులు ఆలయ అభివృద్ధికి వారి యొక్క సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త మండలి అద్యక్ష/లు కత్తుల చెంగల రాయుడు మాట్లాడుతు పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు దంపతుల హయాంలో బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని జొన్నవాడ పుణ్యక్షేత్రం శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం ఎంతో అభివృద్ధి చెందిందని రానున్న రోజుల్లో మన కనకదుర్గ అమ్మవారి దేవస్థానం కూడా వారి పర్యవేక్షణలో ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు.దేవస్థానమునకు 30 కుర్చీలను వితరణ చేసిన పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడ్ని, పుట్టా లక్ష్మీకాంతమ్మ దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కమీటి సభ్యులు పాల్గొన్నారు.

## జెడ్పీ గోడ పగలకొట్టడం పై ఆనం అరుణమ్మ ఆగ్రహం



**నెల్లూరు కలెక్టరేట్, మే 23, ప్రభాతవార్త** నగర పరిధిలోని పాత జిల్లా పరిషత్ కార్యాలయ, భవనం ప్రహరీ గోడ శనివారం మునిసిపల్ శాఖ వారు రోడ్ ఎక్స్టెన్షన్ నిమిత్తం ప్రహరీ గోడను ముందు భాగం కొంతమేర తొలగించారు. సంఘటన తెలిసిన వెంటనే జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మున్సి పల్ కమిషనర్ ఓ. నందన్‌ను ఫోన్ చేసి తమ అనుమతి లేకుండా ప్రహరీ గోడను ఎలా తొలగిస్తారని కమిషనర్‌కు తనదైన శైలిలో అరుణమ్మ మాట్లాడడంతో మునిసిపల్ శాఖ వారు గోడ పునా నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారని జెడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమానికి రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలి



**కోవూరు, మే23 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో జూన్ 15వ తేది నుంచి జూలై 14వరకు జరగనున్న ఎస్ఐఆర్ కార్యక్రమానికి అన్ని రాజ కీయ పార్టీలు పూర్తిస్థాయిలో సహకరించాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య తెలిపారు. ఈ మే రకు శనివారం తహసీల్దార్ కార్యాలయంలో కోవూ రు నియోజకవర్గ స్థాయి సంబంధించి అన్ని రాజ కీయ పార్టీల నాయకులతో ప్రత్యేక సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 15వ తేది నుంచి జూలై 14 వరకు ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించి బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఆ ఇంట్లోని ఓటర్లకు సంబంధించిన వివరాలు పూర్తిస్థాయిలో సేకరిస్తారని, ఇప్పటికే దీనికి సంబంధించి బీఎల్‌వోలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఓటర్ల జాబితా సవరణకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో సహకరించి ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక బూత్ స్థాయి ఏజెంట్‌ను ఆయా పార్టీలు నియ మించుకోవాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఓటర్ల జాబితా సవరణలకు అన్ని రాజకీ య పార్టీలు సహకరించి దీనిని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్ర మంలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదుమండలాల తహసీల్దార్లు ఏ.వెంకటేశ్వర్లు, మురళి, స్ఫూర్తిరెడ్డి,విడవలూరు తహసీల్దార్,ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్‌సురేష్, సీనియర్ అసిస్టెంట్‌రమణయ్య, టీడీపీ, బీజేపీ, వైసీపీ, జనసేన, సీపీఎం, సీపీఐకు సంబంధించిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాధలో ఉన్న కుటుంబాలకు ఎమ్మెల్యే భరోసా

### :రేగడిచెలిక, నార్త్ రాజుపాలెంలో పరామర్శ



**కొడవలూరు, మే 23 ప్రభాతవార్త:** మండ లంలోని రేగడిచెలిక పంచా యతీ మాజీ సర్పంచ్ నల పుల శ్రీనివా సులు మా తృమూర్తి ఇటీవల మృతి చెందడంతో, కోవూ రు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్ర శాం తి రెడ్డి వారి కుటుంబా న్ని పరామర్శించి ప్రగాఢ సా నుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం నార్త్‌రాజుపాలెం గ్రామానికి చెందిన టీడీపీ సానుభూతిపరుడు కొండా రవిశేఖర్‌రెడ్డి మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో, వారి కుటుంబాన్ని కూడా ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్పు తెలిపారు. ఈ కార్యక్రమంలో మం డల టీడీపీ అధ్యక్షుడు నాపా వెంకటేశ్వర్ల నాయుడు, కరకట మల్లికార్జున్, తువ్వర ప్రవీణ్‌కుమార్, పాటూరి రమేష్‌బాబు, బండి కిరణ్‌కుమార్, భూలోకం విజయకుమార్, గరికిపాటి రాజేంద్ర, బాబి, వరగాని వెంక టేశ్వర్లు, శ్రీనివాసులు యాదవ్, బండి ప్రవీణ్‌కుమార్, మయూరి సిద్ధార్థ, నాశనం ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల ఆక్రమాలపై బాధ్యులపై చర్యలు తీసుకోండి

### - ఎమ్మెల్యేకు జనసేన నాయకులు వినతి



**చిల్లకూరు, మే 23, ప్రభాతవార్త** మండలం కడివేడు ప్రాంత ప్రభుత్వ భూముల వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి, అక్రమాలపై బాధ్యులపై చర్యలు తీసుకుని భూములను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని గూడూరు జనసేన పార్టీ నాయకులు ఎమ్మెల్యేకి వినతిపత్రం సమర్పించారు. శనివారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి లీగల్ సెల్, జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర రావు, గూడూరు నియోజకవర్గం జనసేన పార్టీ పిఓసి కె.మోహన్ కలిసి స్థానిక కూటమి ఎమ్మెల్యేకి విన్నవించారు. ప్రత్యేకంగా గూడూరు నియోజకవర్గం లోని చిలుకూరు మండలం కడివేడు ప్రాంతంలో ఉన్న విలువైన ప్రభుత్వ భూములు, ప్రజాప్రయోజనాల కోసం కేటాయించిన స్థలాలు అక్రమ ఆక్రమణలకు గురయ్యాయని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం, అప్పటి రెవెన్యూ అధికారుల పాత్రపై పూర్తిస్థాయి విచారణ జరిపి,ముఖ్యంగా అప్పటి ఎంఆర్ఓ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. అక్రమ రికార్డులు, తప్పుడు పాస్‌బుక్లు, అనధికార మార్పులు జరిగి ఉంటే వాటిని రద్దు చేసి, ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుని ప్రజా అవసరాల కోసం వినియోగించాలని ఎమ్మెల్యేని కోరారు. అలాగే భూముల పూర్తి సర్వే నిర్వహించి, అసలు హద్దులను గుర్తించి ప్రజలకు పారదర్శకంగా వివరాలు వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే దేవాదాయ శాఖకు సంబంధించిన అధికారులు అవకతవకులు, ప్రభుత్వ భూములు, ఆలయ ఆస్తుల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండకూడదని, భవిష్యత్ తరాల ప్రయోజనాల కోసం వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని జనసేన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సాయి కిరణ్, నవీన్ కుమార్, లతీఫ్, శ్రీను పాల్గొన్నారు.

## నక్కల వాగులో అక్రమ మట్టి తవ్వకాలపై నిరసన

### - జనసేన పార్టీ ఏ.ఎస్.పేట మండల కన్వీనర్ అక్బర్ బాషా





**అనుమసముద్రంపేట, మే23, ప్రభాతవార్త :** ఏ.ఎస్.పేట మండల పరిధిలోని నక్కల వాగులో జరుగు తున్న అక్రమ మట్టి తవ్వకాలు, రైతుల కాలువలను మూసివేయడం వంటి సమస్యలపై జనసేన పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు. జనసేన పార్టీ ఏ.ఎస్.పేట మండల కన్వీనర్ అక్బర్ బాషా నాయకత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి కాన్వాయ్‌ను నక్కల వాగు బ్రిడ్జి వద్ద ఆపి అక్కడ జరుగుతున్న పరిస్థితులను ప్రత్యక్షంగా చూపించా రు.నక్కల వాగులో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న మట్టి తవ్వకాల వల్ల భారీ గుంతలు ఏర్పడి ప్రజలకు, రైతులకు ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని జనసేన నాయకులు వివరించారు. అదే విధంగా నక్కల వాగు నుండి బీరాపిరి ప్రాంతానికి వెళ్లే రైతుల కాలువలను మూసివేయడం వల్ల సాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అక్రమ తవ్వకాల ప్రాంతాలకు సంబంధించిన ఫోటోలను, పూర్తి వివరాలతో కూడిన అర్జీని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి జనసేన నాయకులు అందజేశారు. సమస్య తీవ్రతను వివరించిన అనంతరం మంత్రి గారు స్పందించి వెంటనే ఉన్నతాధికారులను పంపించి పూర్తి స్థాయి విచారణ నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. అక్రమ మట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేసి, రైతుల కాలువలను పునరుద్ధరించి ప్రజలకు న్యాయం చేయాలని జనసేన పార్టీ మండల కన్వీనర్ అక్బర్ బాషా డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, అక్రమాలపై పోరాటం కొనసాగిస్తామని జనసేన నాయకులు స్పష్టం చేశారు.

## టిపి గూడూరులో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

### - 20 ద్విచక్ర వాహనాల స్వాధీనం



**తోటపల్లి గూడూరు, మే 23, ప్రభాత వార్త:**మండలంలోని గూడూరు హరిజన వాడలో శనివారం సాయంత్రం పోలీసులు భారీస్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరే షన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ, డీఎస్పీ ఆదేశాల మేరకు కృష్ణపట్నం సీఐ కె. రఘుబాబు ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై వీరేంద్రబాబు నేతృత్వంలో ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ప్రాంతంలోని వీధులు, అనుమానాస్పద ప్రాం తాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో పత్రాలు సరిగా లేని సుమారు 20 ద్విచక్ర వాహ నాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహనాలకు సంబంధించిన పూర్తి ఆధారాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు సమర్పించిన యజమానులకు మాత్రమే వాహనాలు తిరిగి అప్పగిస్తామని అధికారులు స్పష్టం చేశారు. సరైన పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడం, నేర నియంత్రణే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై అవగాహన కల్పిస్తూ, హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్ :ఎమ్మెల్యే



**గూడూరు, మే 23, ప్రభాతవార్త** పేద లకు వరం సిఎం రిలీఫ్‌ఫండ్ అని గూ దూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. శనివారం గూడూరు పట్ట ణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వా రా మంజూరైన 51 చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ 13 లక్షల 73 వేల 388 రూపాయలు సహాయ చెక్కు లను లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో ఒక్కరికి కూడా సీఎం సహాయనిధి రాలేదని గుర్తు చేశారు. మండల నాయకులు తమ ప్రాంతంలో ఎవరైనా పేద ప్రజలు ఆరోగ్య నిమిత్తం ఇబ్బంది పడుతుంటే వారిని గుర్తించి తెలియజేయాలని పార్టీలకతీతంగా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని వెల్లడించారు. పులిమి శ్రీనివాసులు, శీలం కిరణ్ కుమార్, పాల్గొన్నారు.

## గడ్డి నివారణ మందుపై 60 రోజుల నిషేదం

### ఎఒఎం.సుచ్చేంద్రప్రసాద్



**కోట,మే 23 ప్రభాతవార్త** కాల్వల్లో కలుపు నివారణకు ఉపయోగించి పారాక్వాట్ డీకోలరైడ్ 24 ఎస్ఎల్ ఉత్పత్తిని అమ్మకాలు నిల్లవలు పంపిణీ పై రాష్ట్ర ప్రభుత్వం 60 రోజుల తాత్కాలిక నిషేదం విధించిందని మం డల వ్యవసాయాధికారి ఎం.సుచ్చేంద్ర ప్రసాద్ చెప్పారు. శనివారం ఆయన కోట, విద్యానగర్ ల్లో పురుగుల మందుల దుకాణాలను ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పుగా తయారైన ఈమందును అన్ని రూపాల్లో ప్రభుత్వం నిషేధించిందన్నారు .పారాక్వాట్ డీక్లోరైడ్ మందు అత్యంత ప్రమాదకరమైన గడ్డి సంహారిణి, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయాధారిత ప్రాంతాల్లో దీనివల్ల మరణాలు రేటు ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వ ఆదేశాలతోనే పురుగుల మందు దుకాణాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. మళ్లీ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చే వరకు ఏవరు ఈ ముందును అమ్మరాదన్నారు.